

గణేష్, బక్రీద్ ఉత్సవాలకు పటిష్ట బందోబస్తు

● ఎస్పీ సన్‌ప్రీత్‌సింగ్ 6లో - ఆసిఫాబాద్ రూరల్

ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY



20 కుమరం భీం
ఆదివారం 27 ఆగస్టు 2017

మహాగణపతిం భజే..

● ఘనంగా వినాయక చవితి వేడుకలు ● ప్రత్యేక అలంకరణలతో మండపాలు ● కొలువుదీరిన గణనాథులు
● పల్లెల నుంచి పట్టణాల వరకు శోభాయమానం ● మంటపాల వద్ద భక్తుల సందడి



జై..జై గణేశా..

ఆసిఫాబాద్ అంబేద్కర్ చౌక్‌లో మట్టితో తయారు చేసిన గణనాథుడు



కాగజ్‌నగర్‌లో గణేష్ మండపం వద్ద పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కోనేరు కోనప్ప

వినాయక చవితి వేడుకలు శుక్రవారం అంబరాన్నంటాయి. అందంగా అలంకరించిన మండపాల వద్దకు వివిధ రూపాల్లో ఉన్న భారీ గణనాథులను వాహనాల్లో డప్పుచప్పులు, మంగళ వ్యాయిదాల మధ్య తరలించి ప్రతిష్ఠించారు. పర్యావరణాన్ని దృష్టిలో పెట్టుకుని పలు ప్రాంతాల్లో ప్రతిష్ఠించిన మట్టి విగ్రహాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. కాగజ్‌నగర్‌లో ఎమ్మెల్యే కోనేరు కోనప్ప మట్టి గణనాథులను పంపిణీచేసి మండపం వద్ద పూజల్లో పాల్గొన్నారు. ఆసిఫాబాద్‌లో ఎస్పీ సన్‌ప్రీత్‌సింగ్, లయన్స్‌క్లబ్ సభ్యులు మట్టి వినాయకులను పంపిణీ చేశారు. నవరాత్రోత్సవాల సందర్భంగా మంటపాల వద్ద భక్తులతో సందడి నెలకొంది.

లోపలి పేజీల్లో

జోరు వాన...

● ఆసిఫాబాద్‌లో వ్యాపార సముదాయాలు జలమయం
● దుకాణాల్లోకి చేరిన వరద నీరు ● పలు కాలనీల్లో చెరువులను తలపించిన రోడ్లు

9లో - ఆసిఫాబాద్/కాగజ్‌నగర్

ఆసిఫాబాద్‌లో ఉర్దు పాఠశాల ఎదుట వరద నీరు



ఆగని కిడ్నీ వ్యాధి బాధితుల మరణాలు

● వంజరిగూడలో మరొకరి మృతి
● భయాందోళనలో గ్రామస్థులు



రాంచందర్(ఫైల్)

6లో - లింగాపూర్



చికిత్స పొందుతున్న విద్యార్థులు

23 మంది విద్యార్థులకు అస్వస్థత

● జైనూర్ జడ్పీఎస్ఎస్‌లో వికటించిన మధ్యాహ్నభోజనం

6లో - జైనూర్

ఇంటర్వ్యూ I.N.T.E.R.V.I.E.W

రైతుల సంక్షేమానికి చర్యలు

- దాదారావు, మంచిర్యాల జిల్లా వ్యవసాయ విస్తరణ అధికారి



మందమర్రి : జిల్లాలో రైతు సంక్షేమమే ధ్యేయంగా చర్యలు తీసుకుంటున్నామని మంచిర్యాల జిల్లా వ్యవసాయ విస్తరణ అధికారి దాదారావు పేర్కొన్నారు. రైతుల ఆర్థిక ప్రగతే లక్ష్యంగా పని చేస్తున్నామన్నారు. సకాలంలో రైతులకు పంట రుణాలను అందజేస్తూ ప్రగతి పథంలో తీసుకువెళ్లే ప్రయత్నం చేస్తున్నామని ఆంధ్రజ్యోతికి ఇచ్చిన ఇంటర్వ్యూలో మంచిర్యాల జిల్లా వ్యవసాయ విస్తరణ అధికారి దాదారావు పేర్కొన్నారు.

ఆంధ్రజ్యోతి : జిల్లాలో ఎంత సాగు భూమి ఉంది?

అధికారి : జిల్లాలో 2 లక్షల 26 ఎకరాల సాగు భూమి ఉంది. 1,43,000ల మంది రైతులు వ్యవసాయం చేస్తున్నారు. వీరి సంక్షేమం, పంటల అభివృద్ధికి సంబంధించి ఎప్పటికప్పుడు చర్యలు చేపట్టడం జరుగుతుంది. ప్రత్యేకంగా పంటల అభివృద్ధికి తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరిస్తూ రైతులకు చేదోడు వాదోడుగా ఉంటున్నాం.

ఆంధ్రజ్యోతి : జిల్లాలో రైతులకు ఎన్ని రుణాలు ఇచ్చారు?

అధికారి : జిల్లాలో దాదాపు ఆరు వందల కోట్లపై పైగా పంట రుణాలు ఇవ్వడం జరిగింది. జిల్లాలోని ఎస్‌బీఐ, ఆంధ్రబ్యాంక్, ఎస్‌బీహెచ్, తెలంగాణ గ్రామీణ బ్యాంక్, విజయ బ్యాంకుల నుంచి రుణాలను అందజేశాం. ఈ రుణాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి. ఎప్పటికప్పుడు సీజన్ వారీగా భూమి అనుకూలతను బట్టి పంటలు వేయాలని కూడా సలహాలు సూచనలు ఇస్తున్నాం.

ఆంధ్రజ్యోతి : జిల్లాలో వ్యవసాయ విస్తరణ అధికారులు ఎంత మంది ఉన్నారు?

అధికారి : జిల్లాలోని 15 మండలాలకు సంబంధించి 17 మంది వ్యవసాయ అధికారులు పని చేస్తున్నారు. సిబ్బంది 62 మంది పని చేస్తున్నారు. ప్రతీ రోజు వ్యవసాయ అధికారులు మండలాలకు వెళ్లి రైతులకు భూసార పరీక్షలు, పంటల అభివృద్ధికి సంబంధించి వివరాలను వెల్లడిస్తారు. ఏయే పంటలను వేయడం ద్వారా అధిక దిగుబడిని సాధిస్తారో తెలియజేస్తారు. తమ సిబ్బంది పని తీరు బాగుంది. రైతులు కూడా విషయాలను తెలుసుకొని పంటలను పండిస్తున్నారు. భూసార పరీక్షలు కూడా చేసుకోవడంలో రైతులందరికీ అవగాహన పెరిగింది.

ఆంధ్రజ్యోతి : రైతులకు సబ్సిడీపై విత్తనాలు ఇస్తున్నారా ?

అధికారి : జిల్లాలో రైతులకు 50 సబ్సిడీపై విత్తనాలను పంపిణీ చేశాం. దీనిలో వరి, పెసర, మినుము, కందులు ఉన్నాయి. విత్తనాలు మొలకెత్తిన దగ్గర నుంచి ఎలాంటి మందులు వాడాలో పంటలకు సంబంధించి సస్య రక్షణ చర్యలు ఏ విధంగా చేపట్టాలో కూడా వివరిస్తున్నారు. అధిక శాతం రైతులకు పంటలకు సంబంధించి అన్ని విషయాలను తెలియజేయడానికి కార్యాలయాల్లో సిబ్బంది ఎప్పుడు అందుబాటులో ఉంటారు. అంతే కాకుండా ప్రభుత్వం కూడా రైతులకు సంబంధించి ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలను ఎప్పటికప్పుడు తెలియజేస్తున్నాం.

సోషల్ మీడియాకు..

'ఫేక్' ఫీవర్

- అసత్య ప్రచారాలను షేర్ చేస్తున్న నెటిజన్లు
- చిక్కులు తప్పవంటున్న న్యాయ నిపుణులు

రామకృష్ణాపూర్ : ఆధునిక సాంకేతిక యుగంలో స్మార్ట్‌ఫోన్లతో ప్రపంచమంతా కుగ్రామంగా మారిపోయింది. ప్రపంచంలో ఎక్కడ, ఏ చిన్న విషయం జరిగినా క్షణాల్లో సామాజిక మాధ్యమాల ద్వారా ప్రతి ఒక్కరికీ తెలుస్తోంది. కానీ కొంత మంది నెటిజన్లు అసత్య ప్రచారాన్ని కూడా సోషల్ మీడియాలో షేర్ చేస్తున్నారు. దీంతో పలువురు నెటిజన్లు ఏది వాస్తవమో, ఏది అసత్యమో తెలియని పరిస్థితిలో అయోమయానికి గురవుతున్నారు. సోషల్ మీడియాలో కొంతమంది నిజాలు తెలుసుకోకుండా వాట్సప్, ఫేస్‌బుక్ ద్వారా వైరల్ అవుతున్న పోస్టులను ఇతరులకు పంపుతున్నారు. వ్యక్తిగత విషయాల నుంచి మొదలుకుని సామాజిక అంశాలను సైతం ఇతరులకు పంపుతూ గందరగోళాన్ని సృష్టిస్తున్నారు. చేతిలో స్మార్ట్ ఫోన్ ఉందని న్యాయపరమైన నిబంధనలు తెలుసుకోకుండా అబద్ధపు ప్రచాచాన్ని వైరల్ చేస్తున్నారు. ఎంతో కొంత పరిజ్ఞానాన్ని కలిగిన వారు సైతం ఈ పోస్టులతో ఆందోళనకు గురవుతున్నారు.

● డీజేలకు అనుమతి ఉందంటూ ప్రచారం...

ఉత్సవాలు, ఊరేగింపుల్లో శబ్దకాలుష్యం కలిగించే డీజేల వినియోగంపై శాంతిభద్రతలు పర్యవేక్షించే పోలీస్ శాఖ నిషేధం విధించింది. అయితే వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలు కొనసాగుతుండటంతో సోషల్ మీడియాలో డీజేలపై నిషేదాజ్ఞలను హైకోర్టు సడలించిందనే అసత్యపు పోస్టింగ్‌లు వాట్సప్, ఫేస్‌బుక్‌లలో వైరల్ అవుతున్నాయి. దీంతో పలువురు యువకులు గణపతి ఉత్సవాలకు డీజేలను వినియోగించుకోవచ్చా లేదా అనే విషయంలో తర్జన భర్జనకు గురవుతున్నారు.

● చైనా వస్తువుల నిషేధంపై....

చైనా వస్తువులు నిషేధించారని వాటిని కొనుగోళ్లు చేసిన వారికి జరిమానా అంటూ ఇటీవల కాలంలో సోషల్ మీడియాలో పోస్టింగ్‌లు వైరల్ అయ్యాయి. ఇది నిజమేనని ఒకరికొకరు ఫార్వర్డు చేస్తుండటంతో దీనిపై చర్చ ఊపందుకుంది. అసలు చైనా వస్తువుల నిషేధం విషయంలో న్యాయస్థానాల్లో వ్యాజ్యాలే లేనపుడు తీర్పు ఎక్కడిదనే వివరఐ బయటకు రావడంతో ఇదంత తప్పుడు ప్రచారం అని తేలింది. ఇవి కాకుండా రక్తం, కిడ్నీ దాతల పేరుతో, తప్పిపోయారనే తప్పుడు సమాచారాలతో పెద్ద ఎత్తున సామాజిక మాధ్యమాల పోస్టింగులు అందరినీ అయోమయానికి గురిచేస్తున్నాయి. ఈ పోస్టింగ్‌లు నిజమో, కాదో తెలుసుకోకుండా చేసే పోస్టింగ్‌లతో గ్రూపు అడ్మిన్‌తో పాటు వినియోగదారులు న్యాయపరమైన చిక్కులు ఎదుర్కోవలసి వస్తుంది. చేతిలో స్మార్ట్ ఫోన్ ఉంది కదా అని ఏది పడితే అది ఫార్వర్డ్ చేస్తే చిక్కులు తప్పవని న్యాయ నిపుణులు హెచ్చరిస్తున్నారు.



డీజే సౌండ్ సిస్టమ్

అసత్య ప్రచారాలపై కేసులు..

- రాంచందర్‌రావు, సీఐ, మందమర్రి



సోషల్ మీడియాలో డీజేలకు అనుమతి వచ్చిందని జరుగుతున్న ప్రచారాన్ని నమ్మవద్దు. వివాహ వేడుకలు, ఉత్సవాల్లో డీజేలు నిషేధం. ఇటువంటి తప్పుడు ప్రచారాలతో ఎవరైనా డీజేలను పెట్టినట్లయితే చట్టప్రకారం కేసులు నమోదు చేస్తాం. అంతేకాకుండా వాటికోసం వినియోగించిన వాహనాలను సైతం జప్తు చేయడం జరుగుతుంది. సామాజిక మాధ్యమాలలో వస్తున్న ప్రచారాల విషయంలో ప్రతి ఒక్కరు జాగ్రత్తలు వహించాలి.

ఆధ్యాత్మికం

గూడెం ఆలయంలో ప్రత్యేక పూజలు..



కొలువు దీరిన శ్రీసత్యదేవుడు

- గూడెం శ్రీసత్యనారాయణస్వామి దేవాలయంలో ఉదయం 5 గంటల నుంచి 7 గంటల వరకు సుప్రబాతం, ఆరాధన, బాలబోగము.
- ఉదయం 7 గంటల నుంచి ధర్మ దర్శనము, స్వామి తీర్థప్రసాదం వితరణ అర్చకుల పూజలు
- మధ్యాహ్నం 12:15 గంటలకు స్వామివారికి మహా నివేదన, హారతి, మంత్రపుష్పం.
- గూడెం దేవస్థానాన్ని మధ్యాహ్నం 1 గంట నుంచి 3 గంటల వరకు మూసివేస్తారు.
- ఆ సమయంలో ఆలయ కౌంటర్లు, కార్యాలయాలు కూడా మూసి ఉంటాయి.
- సాయంత్రం 6 గంటల నుంచి స్వామి వారికి బోగము, హారతి, మంత్రపుష్ప నివేదన.
- రాత్రి 7 గంటల సమయంలో గూడెం ప్రధానాలయం మూసివేస్తారు.

శ్రీసత్యనారాయణస్వామి సామూహిక వ్రతాలు ఇలా..

- శ్రీ సత్యనారాయణస్వామి సామూహిక వ్రతాల మొదటి బ్యాచ్ ఉదయం 9 గంటలకు, రెండో బ్యాచ్ ఉదయం 11గంటలకు, మూడో బ్యాచ్ సాయంత్రం 3.30 గంటల నుంచి నిర్వహిస్తారు. వ్రతం ఆచరించే భక్తులు పూలు పండ్లు, కొబ్బరికాయలు, మంగళహరతిప్లేటు, మాణిక్యాలు, చెంబు, గ్లాస్‌ను వెంటతెచ్చుకోవాల్సి ఉంటుంది. మిగిలిన సామూహిక వ్రత పూజా సామగ్రి ఆలయంలోనే అందజేస్తారు.

Employee Voice

ఉద్యోగి వాయిస్

కేజీబీవీ ఉపాధ్యాయులకు వేతనాలు పెంచాలి

- శాంతికుమారి, టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి



శ్రీరాంపూర్ : కేజీబీవీ ఉపాధ్యాయులకు ప్రభుత్వ టీచర్లతో సమానంగా వేతనాలు పెంచాలి. సంవత్సర కాలంగా వేతనాలు పెంచాలని విన్నవించినా ఫలితం లేదు. వేతనాల పెంపు కోసం పలు ఆందోళనలు నిర్వహించాం. ముఖ్యమంత్రి కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులు ఉండకూడదని ప్రకటించినప్పటికీ కేజీబీవీ ఉద్యోగులను కాంట్రాక్టు సిబ్బందిగా పరిగణిస్తున్నారు. ప్రభుత్వ ఉపాధ్యాయ, ఉద్యోగులకు 10వ పీఆర్‌సీ సంవత్సరాలుగా అమలవుతున్నా కేజీబీవీ ఉద్యోగులకు వర్తించడం లేదు. ఇతర రాష్ట్రాల కంటే కేజీబీవీ ఉపాధ్యాయ, ఉద్యోగులకు తక్కువ వేతనాలు ఉన్నాయి. 6-8తరగతులకు బోధించేందుకు రెసిడెన్షియల్ పద్ధతిలో కేజీబీవీ టీచర్లను నియమించి 10వ తరగతి వరకు బోధిస్తున్నప్పటికీ సరైన వేతనాలు అందడం లేదు. కేజీబీవీ పాఠశాలల్లో మహిళా టీచర్లకు మెటర్నిటీ సమయంలో వేతనాలు అమలు కావడం లేదు. సమాన పనికి సమాన వేతనం, అదనపు పనికి అదనపు వేతనం వర్తించడం లేదు.

ఏఈఈ మృతిపై విచారణ

● బాధిత కుటుంబాన్ని ఆదుకుంటామని చీఫ్ ఇంజనీర్ వెల్లడి


ఏఈఈ మృతిపై విచారణ చేస్తున్న చీఫ్ ఇంజనీర్ సత్యనారాయణరెడ్డి

మంచిర్యాల రూరల్ : మంచిర్యాల జిల్లా పంచాయతీ రాజ్ క్వాలిటీ కంట్రోల్ విభాగంలో ఏఈఈ పని చేస్తున్న దేవి శ్రీకాంత్ మృతికి గల కారణాలపై శనివారం పంచాయతీ రాజ్ ఈఎన్‌సీ(ఇంజనీర్ ఇన్ చీఫ్) సత్యనారాయణరెడ్డి జిల్లా కేంద్రంలో అధికారులతో సమావేశమై విచారణ చేపట్టారు. అనంతరం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. మంచిర్యాల జిల్లాలో క్వాలిటీ కంట్రోల్ విభాగంలో పని చేసిన శ్రీకాంత్ మృతిపై శాఖ పరంగా పూర్తి విచారణ జరిపిస్తామని చెప్పారు. విచారణ ఆదిలాబాద్ ఎస్‌ఈ రమేష్ ఆధ్వర్యంలో జరుగుతుందని వివరించారు. ఎస్‌ఈ నివేధిక రాగానే చర్యలు తీసుకుంటామని చెప్పారు. సూసైడ్ నోట్ ఆదారంగా పోలీసులు ఇప్పటికే కేసు నమోదు చేశారని తెలిపారు. ఆ విభాగంలోని డీఈ, ఏఈలతో వివరాలు సేకరిస్తున్నామన్నారు. మృతుడు ఉద్యోగంలో చేరి 14 నెలలు పూర్తయిందన్నారు. మృతుడి కుటుంబీకులకు లక్ష సొంతంగా అందజేసినట్లు ఆయన తెలిపారు. అంతే కాకుండా సంబంధిత మంత్రితో మాట్లాడి బాదిత కుటుంబీకుల్లో ఒకరికి ఉద్యోగం ఇప్పించేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఈ మేరకు జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం ఎండపెల్లి గ్రామానికి వెళ్లి మృతుని కుటుంబీకులను పరామర్శించినట్లు తెలిపారు. కార్యక్రమంలో సీఈ జాన్‌మిల్టన్, ఎస్‌ఈ రమేష్(ఆదిలాబాద్), ప్రకాష్ (కరీంనగర్), మంచిర్యాల ఈఈ కేశవరావు, తదితరులు పాల్గొన్నారు.

స్థానికులకే ఉద్యోగ అవకాశాలు కల్పించాలి


డీటీడీఓకు వినతి పత్రం అందజేస్తున్న స్థానికులు

కెరమెరి : జోడేఘాట్‌లోని గిరిజన మ్యూజియంలో స్థానికులకే ఉద్యోగ అవకాశాలు కల్పించాలని పలువురు శనివారం డీటీడీఓ కృష్ణనాయక్‌కు వినతి పత్రం అందజేశారు. స్థానికులు, కుమరం భీం వారసులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామన్న ఐటీడీఏ డీఓ ప్రకటనకు విరుద్ధంగా నియామకాలు చేపట్టారని, తగిన చర్యలు తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో కుమరం భీం పోరు గ్రామాల కమిటీ అధ్యక్షుడు పెందూర్ రాజేశ్వర్, నాయకులు కుమరం యశ్వంత్‌రావు, కేశవ్‌రావు, మారుతి, జుగ్నాక రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

భూ నిర్వాసితులకు న్యాయం చేస్తాం

● స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రాథోడ్ రమేష్

సిర్పూర్(టి): కుమరం భీం ప్రాజెక్టు కాలువ నిర్మాణంలో భూ ములు కోల్పోతున్న నిర్వాసితులకు అన్ని విధాల న్యాయం జరిగేలా కృషి చేస్తామని జిల్లా స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రాథోడ్ రమేష్ అన్నారు. శనివారం మండలంలోని చిచ్చుపల్లి గ్రామంలో భూ నిర్వాసితులతో గ్రామంలో గ్రామసభ నిర్వహించారు. అందరి ఇష్టానుసారం ఎకరాకు రూ.2.60 లక్షలు చెల్లిస్తామని గ్రామసభలో తీర్మానం చేశారు. కార్యక్రమంలో ఆర్డీవో రమేష్‌బాబు, ఎంఆర్ఐ రామునాయక్, వీఆర్వో సత్యనారాయణగౌడ్, చింతకుంట మాజీ సర్పంచు మహేందర్‌నాయక్, రైతులు పాల్గొన్నారు.

ట్రాన్స్‌ఫార్మర్ పేలి యువకుడికి గాయాలు

నస్పూర్ : మండలంలోని సీసీసీ కార్నల్ సమీపంలోని రాంనగర్ హనుమాన్ ఆలయం వద్ద ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ శనివారం పేలడంతో పక్క నుంచి నడుచుకుంటూ వెళ్తున్న దీక్షిత్ అనే యువకునికి స్వల్పగాయాలయ్యాయి. వెంటనే అతడిని ఆసుపత్రికి తరలించారు. ట్రాన్స్‌ఫార్మర్ పేలిన విషయాన్ని అధికారులకు తెలిపినప్పటికీ స్పందించలేదని స్దానికులు తెలిపారు. ఈ విషయంపై ఏఈ రాజశేఖర్‌ను వివరణ కోరగా చుట్టుపక్కల ఉన్న షాపుల ఎర్తింగ్ కారణంగానే ప్రమాదం జరిగిందని చెప్పారు. ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు విషయంలో అభ్యంతరాలు వ్యక్తం కావడంతో మరో చోటికి మార్చినట్లు తెలిపారు.

పురుగుల మందు తాగి యువకుడి ఆత్మహత్య


జాదవ్ విజేష్ మృతదేహం

లింగాపూర్: మండల కేంద్రానికి చెందిన జాదవ్ విజేష్(35) అనే యువకుడు గురువారం రాత్రి పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడి భార్య జాదవ్ బుల్లిబాయి కథనం ప్రకారం.. విజేష్ ఏడాది క్రితం దుబాయి వెళ్లేందుకు అప్పులు చేశారు. కాగా అక్కడ సరైన పని లేక పోవడంతో తిరిగి వచ్చాడు. అనంతరం అనారోగ్యానికి గురయ్యాడు. అప్పులు ఎలా తీర్చాలని మనస్తాపంతో ఉండేవాడు. ఈ మేరకు గురువారం ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతుడికి ముగ్గురు కూతుర్లు, కుమారుడు ఉన్నారు. ఏఎస్సై వెంకట్‌రెడ్డి కేసు దర్యాప్తు చేస్తున్నారు.

పత్తి మందు పిచికారి చేస్తూ ఒకరి మృతి

లక్షెట్టిపేట: పత్తి పంటకు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోకుండా పురుగుల మందు పిచికారి చేస్తూ దాని ప్రభావంతో ఓ వ్యక్తి మృతి చెందాడు. మండలంలోని గుల్లకోట పరిదిలోని మిట్టపల్లి గ్రామానికి చెందిన రామిల్ల లింగయ్య (42) అనే వ్యక్తి శుక్రవారం తన పత్తి పంటకు క్రిమిసంహారక మందు పిచికారి చేశాడు. రోజంతా మందు పిచికారీ చేసిన లింగయ్య రాత్రి 9గంటల సమయంలో తల తిరుగుందని పడిపోయాడు. కుటుంబ సభ్యులు ఇరుగుపొరుగు వారి సహాయంతో వెంటనే మంచిర్యాల ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. వైద్య పరీక్షలు నిర్వహిస్తుండగానే సుమారు 9:45 ప్రాంతంలో లింగయ్య మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు ఎస్‌ఐ సమ్మయ్య కేసు దర్యాప్తు చేస్తున్నారు.


మృతి చెందిన రామిల్ల లింగయ్య

పిడుగుపాటుకు దెబ్బతిన్న పంట పరిశీలన

కెరమెరి :మండలంలోని సావర్‌ఖేడ గ్రామంలో అయిదు రోజులు క్రితం పిడుగుపాటుకు ధ్వంసయయిన సోనులే హ రికి చెందిన పత్తి పంటను శనివారం ఏఈఓ అఖిల్ హుస్సేన్ ఆధ్వర్యంలో అధికారులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాధిత రైతుకు పరిహారం వచ్చేలా కృషి చేస్తామన్నారు. పంట క్షేత్రాన్ని కలియ తిరిగి రైతుకు సంబంధించి పట్టా పాసు పుస్తకం, బ్యాంకు అకౌంట్ వివరాలు తీసుకున్నారు. అలాగే కేస్లాగూడలో ఏఈఓ వెంకటేష్ పలువురు రైతులకు చెందిన పత్తి పంటను పరిశీలించారు. పంట సంరక్షణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను రైతులకు తెలియపరిచారు. ఆయన వెంట ఐటీడీఏ డైరెక్టర్ కోవదేవ్‌రావు తదితరులు ఉన్నారు.

DIET-2016-18 Batch
Qua: ఇంటర్ 35% Any Category
Fee:15000/-Per Year, Kadapa, A.P.
Cont. : 7673998888, 8008458245

ఆర్కే-1ఏ గనిలో వెలువడిన విష వాయువులు

● రక్షణ చర్యలు చేపట్టిన రెస్క్యూ టీం

రామకృష్ణాపూర్: మందమర్రి ఏరియాలోని ఆర్కే-1ఏ గనిలో శనివారం పని స్థలాల్లో విషవాయువులు వెలువడ్డాయి. మొదటి షిఫ్టు విధులు నిర్వహిస్తున్న కార్మికులు గుర్తించి గని అధికారులకు సమాచారం అందించారు. దీంతో అప్రమత్తమైన అధికారులు రక్షణ సిబ్బంది గనిలోని మూడవ సీమ్ రెండవ డీప్‌లో శాంపిల్ సేకరించి పరిశీలించారు. 400పీపీఎంల విషవాయువులు ఉన్నట్లు రక్షణ అధికారులు కనుగొన్నారు. దీంతో మొదటి షిఫ్టు పనులను నిలిపివేసినట్లు అధికారులు ప్రకటించారు.విషయాన్ని తెలుసుకున్న ఏరియా జీఎం రాఘవులు గని వద్దకు చేరుకుని రెస్క్యూ సిబ్బందిని రంగంలోకి దించి రక్షణ చర్యలు తీసుకున్నారు. సిబ్బంది అప్రమత్తంగా ఉన్నారని ప్ర మాదం ఏమీ జరగలేదని జీఎం చెప్పారు. జీఎం వెంట అధికారులు, గుర్తింపు సంఘం నాయకులు మేడిపల్ల సంపత్, గని ఫిట్ కార్యదర్శి కోడూరి ఎల్లయ్య, తదితరులు ఉన్నారు.


ఆర్కే-1ఏ గనిలోకి దిగుతున్న సింగరేణి రెస్క్యూ సభ్యులు

ఆంధ్రజ్యోతి CLASSIFIEDS

శాంభవి రియల్ ఎస్టేట్స్
రామోజిఫిలిం సిటీ దగ్గర ప్లాట్లు అమ్మబడును. కొనబడును. అంబర్‌పేట్, అబ్దుల్లాపూర్, కోహెడ, బాట సింగారం, తుర్కాన్‌పేట్, సంప్ర : 7702085867, 9948191917, 9573624969
AJK-391041

BUSINESS OFFER
Wanted Town Wise Distributors in Telangana for FONICS LED LIGHTS with investment 25,000/- with good returns. Ph : 96666 00188.
AJB-398661

LEGAL HELPLINE
★ Phany, Passbook, Survey, NOC, MRO, RDO, Collector Works, Land Disputes, Out of Court Settelments, GHMC, Loans ACB & CBI, Cases,
www.indianLegalhelpline.com Ph:7893011777
AJH-376400

పాఠకులకు సూచన:
క్లాసిఫైడ్ ప్రకటనలకు స్పందించే ముందు పూర్తిగా విచారించి తగిన నిర్ణయం తీసుకోగలరు. ప్రకటనదారు ప్రకటిస్తున్న లేదా చేసుకుంటున్న క్లయిమ్‌లతో మా పత్రికకు ఎటువంటి సంబంధం లేదు.
బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు.
పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.
- మేనేజర్

ప్రతి రోజు... క్లాసిఫైడ్స్

Few Management Quota Seats are available in
English Medium
D.Ed/D.El.Ed COLLEGE
Centrally Located in Warangal Urban City
Contact: 9490852251, 9550728431

సదా మీ సేవలో ఆంధ్రజ్యోతి
అ చిరకాలంలోనే అశేష ప్రజాదరణ చూరగొన్న ఆంధ్రజ్యోతికి చందాదారులు/సంవత్సర చందాదారులుగా చేరాలనుకుంటూన్నారా!
అయితే దిగువ పేర్కొన్న ఫోన్ నెంబర్లకు ఫోన్ చేసి చెపితే చాలు మా సిబ్బంది తక్షణం వచ్చి మీకు పత్రిక అందే ఏర్పాటు చేస్తారు.
పత్రిక పంపిణీలో మీరు ఏమైనా అసౌకర్యం ఎదుర్కొంటున్న యెడల నిస్సంకోచంగా ఫోన్ చేసి చెప్పవచ్చు. మా సిబ్బంది సదా మీ సేవకు సిద్ధంగా ఉంటారు.
అసిస్టెంట్ సర్క్యులేషన్ మేనేజర్ : 99854 11274
బ్రాంచ్ మేనేజర్ : 99854 11271
ఇట్లు: బ్రాంచ్ మేనేజర్

మీ ప్రాంతంలో జరిగే సభలు, సమావేశాలు తదితర కార్యక్రమాల వివరాలను మాకు తెలపండి.
WhatsApp

విలేకరుల ఫోన్ నంబర్లు

కాగజ్‌నగర్	9666395085	బెజ్జూరు	9440346914
కాగజ్‌నగర్ టౌన్	7989304350	చింతలమానేపల్లి	8374310141
కాగజ్‌నగర్ రూరల్	9985444423	కౌటాల	9440211194
సిర్పూర్(టి)	9985539180		

అక్రమంగా విద్యుత్ వినియోగిస్తే చర్యలు

సిర్పూర్(టి): మండలంలోని గణేశ్ మండపాల వద్ద నిర్వాహకులు అక్రమంగా విద్యుత్‌ను వినియోగిస్తే వారిపై శాఖ పరమైన చర్యలు తీసుకుంటామని ఏఈ రవీందర్ శనివారం ఒక ప్రకటనలో హెచ్చరించారు. ఆయా మండలుల నిర్వాహకులు విద్యుత్ కనెక్షన్ కోసం రూ.1406 డీడీ చెల్లించి అనుమతి పొందాలని సూచించారు.

ప్రతి ఒక్కరూ యోగా చేయాలి

చింతలమానెపల్లి : ప్రతి ఒక్కరూ నిత్యం యోగా అలవాటు చేసుకోవాలని పతాంజలి యోగా హరిద్వార్ గురువు దాసరి వినోద్ గౌడ్ పిలుపునిచ్చారు. మండలంలోని బాబాపూర్ గ్రామంలో అయిదు రోజుల పాటు యోగా శిక్షణను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన గ్రామస్థులకు యోగ అసనాలపై శిక్షణ ఇచ్చారు. యోగాతోనే సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

పిల్లలకు మీజిల్స్, రుబెల్లా టీకా


చింతలమానెపల్లిలో టీకా వేస్తున్న వైద్య సిబ్బంది

చింతలమానెపల్లి : మండలంలోని బాలాజీ అనుకోడలో శనివారం మీజిల్స్ రుబెల్లా టీకాను వైద్య సిబ్బంది, సూపర్‌వైజర్ ఇందిరా పంచాయతీ కార్యాలయంలో పిల్లలకు వేశారు. ఈ సందర్భంగా సిబ్బంది మాట్లాడుతూ 9 నెలల నుంచి 15 సంవత్సరాల లోపు పిల్లలకు ఈ టీకాలను తప్పకుండా వేయించాలన్నారు. ఏడు వ్యాధుల నివారణకు ఒక్కటే టీకా పని చేస్తుందని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వైద్య పరంగా ప్రత్యేక శ్రద్ధ తీసుకుని అందిస్తున్నాయని ఈ అవకాశాన్ని పిల్లల తల్లిదండ్రులు అవగాహన చేసుకుని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ సందర్భంగా 440 మంది చిన్నారులకు టీకా వేశారు. కార్యక్రమంలో సర్పంచు తారాబాయి మల్లయ్య, ఏఎన్‌ఎంలు రోజ, వీణ, పార్వతి, పుణ్య, జ్యోతి, అంగన్‌వాడీ టీచర్లు శోభారాణి, సత్తమ్మ, ఆశా కార్యకర్తలు ఆయాలు పాల్గొన్నారు.

'మథర్ థెరిసా ఆశయాలను కొనసాగిద్దాం'


కేక్ కట్ చేస్తున్న లయన్స్ క్లబ్ జోనల్ చైర్మన్ డాక్టర్ శ్రీనివాస్

కాగజ్‌నగర్: నిరుపేదల ఆశా జ్యోతి, సంఘ సేవకురాలు మథర్ థెరిసా ఆశయాలను కొనసాగిద్దామని లయన్స్ క్లబ్ జోనల్ చైర్మన్ డాక్టర్ శ్రీనివాస్ అన్నారు. శనివారం మథర్‌థెరిసా జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. దేశంలో మథర్ థెరిసా నిరుపేదలకు వివిధ రకాల సేవలను అందించారని చెప్పారు. అనంతరం రోగులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో డాక్టర్ విద్యాసాగర్, డాక్టర్ అనితతో పాటు లక్ష్మణ్, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బెజ్జూరులో...

బెజ్జూరు : అభాగ్యులకు మథర్ థెరిసా అమ్మ లాంటిదని పెంచికలపేట ఏఎస్సై మృత్యుంజయ్ సర్కార్ అన్నారు. శనివారం పెంచికలపేట మండల కేంద్రంలో మథర్ థెరిసా జయంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మథర్ థెరిసా అడుగు జాడల్లో ప్రతి ఒక్కరూ నడవాలని సూచించారు. కార్యక్రమంలో సర్పంచు పరమేశ్వర్, నాయకులు నగునూరి శ్రీనివాస్, కొండపర్తి ప్రశాంత్, రాచకొండ రాజు, ఇలియాజ్ తదితదరులు పాల్గొన్నారు.

దండాలయ్యా..ఉండ్రాలయ్యా..

● కొలువుదీరిన గణనాథులు ● పూజలు నిర్వహించిన భక్తులు



కాగజ్‌నగర్ డివిజన్‌లో వినాయక చవితి వేడుకలను భక్తులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గణనాథులకు నైవేద్యం సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. నిర్వాహకులు మండపాలను ప్రత్యేకం గా అలంకరించారు.

కాగజ్‌నగర్/బెజ్జూరు/చింతలమానెపల్లి

కాగజ్‌నగర్ పట్టణంలోని 28 వార్డుల్లో గణనాథులు కొలువుదీరారు. నిర్వాహకులు పలు చోట్ల ఏర్పాటు చేసిన గణనాథులు భక్తులను ఆకట్టుకుంటున్నాయి. ప్రధానంగా ద్వారకనగర్‌లో వినాయకుడిని రాగి చెంబులతో ఏర్పాటు చేశారు. అలాగే మెయిన్ మార్కెట్, ఇందిరామార్కెట్, సర్‌సిల్క్ ఏరియాలోని విగ్రహాలు విభిన్న రూపాల్లో ఉన్నాయి. వీటితో పాటు కాపువాడలో గణనాథుడిని పెన్సిల్‌తో ఏర్పాటు చేయగం గమనార్హం. ఈ పండుగ సందర్భంగా శుక్రవారం ఉదయం నుంచి మార్కెట్‌లో రద్దీ పెరిగిపోయింది. మెయిన్ మార్కెట్, సర్‌సిల్క్ ఏరియాలోని మార్కెట్‌తో పాటు ప్రధాన రోడ్లు రద్దీగా మారాయి. కాగా పద్మశాలి భవనం తో పాటు పలుచోట్ల విద్యార్థులకు, కాలనీ వాసులకు ఆయా సంఘాల నాయకులు ఉచితంగా గణనాథుడి మట్టి విగ్రహాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే కోనేరు కోనప్ప మాట్లాడుతూ మట్టి విగ్రహాలు పంపిణీ చేస్తున్న వివిధ కుల సంఘాల వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పర్యావరణ పరిరక్షణకు ఎంతగానో తోడ్పడుతుందన్నారు. ఇంతటి చక్కటి కార్యక్రమాన్ని చేపట్టిన పద్మశాలి సంఘం నాయకులను ఎమ్మెల్యే అభినందించారు. అలాగే పట్టణంలోని 102 మండలిలను ఏర్పాటు చేశారు. వినాయక మండపాలపై సీసీ కెమెరాల నీడలో పోలీసులు పటిష్ఠమైన బందోబస్తు నిర్వహిస్తున్నారు. ప్రధాన కూడళ్లతో పాటు మండపాల సమీపంలో కూడా సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. పట్టణంలో సమస్యాత్మక ప్రాంతాలను కూడా గుర్తించిన పోలీసులు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. **బెజ్జూరు,** పెంచికలపేట మండలాల్లోని ఆయా గ్రామాల్లో గణనాథులు కొలువుదీరారు. భక్తులు భాజాభజంత్రీల మధ్య గణనాథులను ప్రతిష్ఠించారు. గణేశ్ నవరాత్రుల సందర్భంగా గ్రామాల్లో తొమ్మిది రోజుల పాటు ఆధ్యాత్మిక సందడి నెలకొంటుంది. ఈ సందర్భంగా మండపాలను రంగు రంగుల విద్యుత్ దీపాలతో అలంకరించారు. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై మొక్కలు తీర్చుకుంటున్నారు. **చింతలమానెపల్లి** మండలంలో వినాయక చవితి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా బాలాజీ అనుకోడ లో జడ్పీటీసీ డుబ్బుల నానయ్య దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. నవరాత్రుల సం దర్భంగా రాత్రి వేళల్లో భజన కార్యక్రమాలతో మండపాల వద్ద భజనలతో మండపాలు మార్మోగనున్నా యి. మహిళలు పెద్ద ఎత్తున మంగళహారతులతో వినాయక మండపాల వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు.



కాగజ్‌నగర్‌లో మార్కెట్‌లో జనం సందడి


గణనాథుడిని ప్రతిష్ఠించేందుకు తరలుతున్న భక్తులు, చింతలమానెపల్లిలో పూజలు చేస్తున్న భక్తులు

గణేశ్ నవరాత్రులను.. శాంతియుతంగా నిర్వహించుకోవాలి

కాగజ్‌నగర్ టౌన్: గణేశ్ నవరాత్రులు శాంతియుతంగా నిర్వహించుకోవాలని డీఎస్పీ హబీబ్‌ఖాన్ సూచించారు. పట్టణంలో శుక్రవారం పోలీసులు కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక రాజీవ్ గాంధీ చౌరస్తా నుంచి ఎన్టీఆర్ చౌరస్తా వరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ ఎస్పీ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్టు తెలిపారు. గణేశ్ నవరాత్రులు శాంతియుతంగా నిర్వహించుకోవాలన్నారు. కార్యక్రమంలో సీఐలు, ఎస్సైలు, అదనపు బలగాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

● బెజ్జూరులో...

బెజ్జూరు : నవరాత్రులను పురస్కరించుకుని శనివారం బెజ్జూరు, పెంచికలపేట మండల కేంద్రాల్లో పోలీస్ అదనపు బలగాలు కవాతు నిర్వహించాయి. ఈ సందర్భంగా బెజ్జూరు ఎస్సై శివ ప్రసాద్ మాట్లాడుతూ పండుగలను శాంతియుత వాతావరణంలో నిర్వహించుకోవాలని పిలుపునిచ్చారు. గణేశ్ మండపాల వద్ద డీజేలు అనుమతి లేదని చెప్పారు. మండపాల వద్ద ఎలాంటి గొడవలు జరిగినా త పోలీసులకు సమాచారం అందించాలన్నారు. కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.


కాగజ్‌నగర్‌లో కవాతు నిర్వహిస్తున్న పోలీసులు

మరుగుదొడ్ల నిర్మాణంలో జాప్యం చేస్తే చర్యలు

● ఎంపీడీఓ ముజాఫరోద్దీర్‌ఖాద్రి

సిర్పూర్(టి): వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణ పనులు, క్యాష్‌లెస్ సర్వేలపై పంచాయతీ కార్యదర్శులు, ఐకేపీ, ఐసీడీఎస్ సిబ్బంది నిర్లక్ష్యం చేస్తే జీతభత్యాలు నిలిపి వేస్తామని ఎంపీడీఓ సయ్యద్ ముజాఫరోద్దీర్‌ఖాద్రి అన్నారు. శనివారం విలేకరులతో మాట్లాడుతూ మండలంలోని 12 గ్రామ పంచాయతీల్లోని 26 గ్రామాల్లో జిల్లా అధికారుల ఆదేశాల మేరకు కార్యదర్శులు, ఐకేపీ, ఐసీడీఎస్ సిబ్బంది వ్యక్తిగత మరుగుదొడ్లు, క్యాష్‌లెస్‌పై త్వరగా సర్వే నిర్వహించాలన్నారు. ఇందులో నిర్లక్ష్యం వహిస్తే వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరిచారు. సర్వే పకడ్బందీగా చేపట్టాలని ఉన్నతాధికారులు సూచించారని చెప్పారు. ఈ విషయంలో జిల్లా ఉన్నతాధికారులకు నివేదిక సమర్పిస్తామన్నా రు. కాగా కలెక్టర్ ఆదేశాల మేరకు ఈ నెల 30, 31 తేదీల్లో రెండు రోజుల పాటు రిజర్వు ఫారెస్టు భూముల్లో హరితవనాలు నాటే కార్యక్రమం ఉందన్నారు. ఈ కార్యక్రమానికి సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, ప్రజాప్రతినిధులు, అధికారులు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

మీ ప్రాంతంలో జరిగే సభలు, సమావేశాలు తదితర కార్యక్రమాల వివరాలను మాకు తెలపండి.

WhatsApp

విలేకరుల ఫోన్ నంబర్లు

జిల్లా స్టాఫ్ రిపోర్టర్	9985456906	కెరమెరి	9440690739
ఆసిఫాబాద్	9440448014	తిర్యాణి	9703356529
ఆసిఫాబాద్‌రూరల్	9985444404	జైనూర్	9440031560
రెబ్బెన	9440234848	లింగాపూర్	9494431001
వాంకిడి	9440922479		

గణపతి బప్పా మోరియా..



ఆసిఫాబాద్‌లో ప్రతిష్ఠించిన గణనాథుడి వద్ద పూజలు చేస్తున్న భక్తులు

- గణనాథుడికి భక్తుల ప్రత్యేక పూజలు
- మండపాలను అలంకరించిన నిర్వాహకులు

ఆసిఫాబాద్/సిర్పూర్(యూ)/వాంకిడి/ రెబ్బెన/తిర్యాణి/కెరమెరి/ ఆసిఫిబాద్ రూరల్

ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలో వాడవాడల గణనాథులు కొలువు దీరారు. నిర్వాహకులు బొజ్జ గణపయ్యల ఏర్పాటుకు మండపాలను అందంగా అలంకరించారు. పట్టణంలోని గాంధీ చౌక్, పొట్టి శ్రీరాములు చౌక్, కన్యకాపరమేశ్వరి ఆలయం, కంచుకోట, బ్రాహ్మణ్‌వాడ, రాజీవ్‌నగర్, బజార్‌వాడీ, సందీప్‌నగర్, ఫైకాజీనగర్, హడ్కో కాలనీ, ఎన్జీవోస్ కాలనీ, జన్కాపూర్, దస్నాపూర్, రాజంపేట, అంబేద్కర్ చౌక్, చెక్ పోస్టు కాలనీ, తారకరామనగర్, గుండి రోడ్, బ్రహ్మంగారి ఆలయం, కస్బావాడీ తదితర కాలనీల్లో గణనాథులను ప్రతిష్ఠించి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. ఆసిఫాబాద్. మండలంలోని ఆయా గ్రామాల్లో, పట్టణంలోని ఆయా విధులలో గణేష్ విగ్రహలను ప్రతిష్ఠించారు. ఆయా గణేష్ మండళ్ల వద్ద, ఇళ్లలో వినాయకుని పెట్టి ప్రత్యేక పూజలు చేశారు. గణేష్ మండళ్ల వద్ద ఉదయం, సాయంత్రం ప్రత్యేక పూజలతో పదకొండు రోజులపాటు ఆయా కాలనీలలో సందడిగా మారనుంది. బ్రాహ్మణవాడ, అంబేద్కర్‌చౌక్‌లోని గణేశ్ మండళ్ల వద్ద ఆన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. అంబేద్కర్‌చౌక్ వద్ద గణేష్ మండలి వద్ద ఏర్పాటు చేసిన ఆన్నదాన కార్యక్రమాన్ని ఎస్పీ సన్‌ప్రీత్‌సింగ్ ప్రారంభించారు. వినాయక చవితిని పురష్కరించుకొని లయన్స్‌క్లబ్, ఓ ప్రైవేటు టీవీ ఛానల్ ప్రతినిధులు మట్టి వినాయకులను పంపిణీ చేశారు. ఆ యా కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ గంధం శ్రీనివాస్, లయన్స్‌క్లబ్ జిల్లా ఆధ్యక్ష, కార్యదర్శులు పుల్లూరి శంకర్, కోట వెంకన్న, లయన్స్‌క్లబ్ డైరెక్టర్లు రావుల వినాయక్‌రావు, రమణరెడ్డి, బీజెపీ నాయకులు బోనగిరి సతీష్‌బాబు, ఖాండ్రే విశాల్, ఎస్‌హెచ్‌ఓ వినోద్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. **సిర్పూర్(యూ)** మండలంలో నవరాత్రి ఉత్సవాలను ఘనంగా ప్రారంభించారు. మండల కేంద్రంలో సర్వజనిక్ గణేష్ మండలి అధ్వర్యంలో వినాయకుడిని ప్రతిష్ఠించారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలను ప్రారంభించారు. ప్రెసిడెంట్‌గూడలో యూత్ ఆధ్వర్యంలో గణేష్ ఉత్సవాలను నిర్వహిస్తున్నా రు. ఎస్సీ కాలనీ, మహాదేవ్‌నగర్‌తో పాటు మహగాం, పటేల్‌గూడ, ధనోర(పి), నేట్నూర్, కొడ్డిగూడ తదితర గ్రామల్లో గణనాథులను ప్రతిష్ఠించారు. కార్యక్రమంలో సర్పంచు ఆత్రం ఓంప్రకాష్, కనక మారుతి, కనక మానిక్‌రావు, మెస్రం కృష్ణ, ఆత్రం రాజ్‌కుమార్, కోట్నాక కృష్ణమోహన్, చింటు, కనక హన్మంత్‌రావు, అనీల్ కుమార్, కమలాకర్, కనకమానోహర్ పాల్గొన్నారు. **వాంకిడి** మండలంలోని ఖమన, ఇందాని, కిరిడి, కనర్‌గామ్, కోమటిగుడ, బెండార, తెజిగుడ, బంబార, తదితర గ్రామాల్లో వినాయక మండపాలను ఏర్పాటు చేసి గణనాథులను ప్రతిష్ఠించారు. మండల కేంద్రంలోని ఇం దిరానగర్‌కాలనీ, హనుమార్ మందీర్, అర్జుగుడ, పెర్కవాడ, శివకేశవనగర్ తదితర కాలనీల్లో వేడుకలను ఘనంగా నిర్వహించారు. **రెబ్బెన** మండలంలో శుక్రవారం వినాయక చవితిని పురస్కరించుకుని గ్రామాలు, కాలనీల్లో భక్తజన సందోహం మధ్య వినాయక విగ్రహాలను ప్రతిష్ఠించారు. ఈ సందర్భంగా విద్యుత్ దీపాలతో వినాయక మండపాలను అందంగా అలంకరించారు. ఆయా కార్యక్రమాల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. **తిర్యాణి** మండలంలోని పెర్కపల్లి, తలండి, భీమారం, తిర్యాణి గ్రామాల్లో భక్తులు గణనాథులను ప్రతిష్ఠించారు. ఈ సందర్భంగా భక్తులు ప్రత్యేక పూజ లు నిర్వహించారు. ఆయా గ్రామాల్లోని ఆలయ కమిటీలు, యువజన సంఘాలు స్థానిక కూడళ్లలో నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహించేందుకు నిర్వహకులు ఏర్పాట్లు చేశారు. తిర్యాణి ఎస్సై శ్రీనివాస్ పోలీసులతో వినాయక పండపాలను సందర్శించి తీసుకోవాల్సిన జాగ్రత్తలను నిర్వాహకులకు సూచించారు. **కెరమెరి** మండల కేంద్రంతో పాటు మండలంలోని ఆయా గ్రామాల్లో గ్రామ కమిటీలు, యువజన సంఘాలు, ఉత్సవ నిర్వహణ కమిటీల ఆధ్వర్యంలో గణనాథులను ప్రతిష్ఠించారు. మండపాల వద్ద భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.







సిర్పూర్(యూ)లో పూజలు చేస్తున్న భక్తులు, రెబ్బెనలో... వాంకిడి ఇందిరానగర్ కాలనీలో ప్రతిష్ఠించిన గణనాథుడు

పిల్లలకు మీజిల్స్, రుబెల్లా వేయించాలి

వాంకిడి: పిల్లలకు మీజిల్, రుబెల్లా వ్యాక్సిన్ తప్పనిసరిగా వేయించాలని ఇందాని హెచ్‌ఎం సుభాష్ సూచించారు. శనివారం మండలంలోని ఇందానిలోని ఉన్నత, ప్రాథమిక పాఠశాలల్లో విద్యార్థులకు మీజిల్స్ రుబెల్లా వ్యాక్సిన్ వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 9 నెలల నుంచి 15 సంవత్సరాల పిల్లలు తప్పనిసరిగా టీకా వేసుకోవాలన్నారు. పాఠశాలకు గైర్హాజరైన విద్యార్థుల ఇళ్ల వద్ద వైద్యసిబ్బంది వెళ్లి టీకా వేయాలన్నారు. కార్యక్రమంలో పీఎస్ హెచ్‌ఎం, ప్రకాష్, వైద్యసిబ్బంది గోదుబాయి, పుష్పలత, రాజేశ్వర్ పాల్గొన్నారు.

30న బీజేపీ దళితమోర్చా జిల్లా స్థాయి సమావేశం

వాంకిడి: బీజేపీ దళితమోర్చా జిల్లా స్థాయి సమావేశాన్ని 30న కుమరం భీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేస్తున్నట్లు జిల్లా అధ్యక్షుడు రాంటెంకే భీంరావు శనివారం ఒక ప్రకటనలో తెలిపా రు. ఈ సమావేశానికి ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు వేముల ఆశోక్‌కుమార్, ఎస్సీ సెల్ కేంద్ర కార్యదర్శి గడ్డం నాగరాజ్, బీజేపీ జిల్లా అధ్యక్షుడు జేబీ పౌడెల్‌తో పాటు బీజేపీ జిల్లా నాయకులు హాజరు అవుతున్నారని పేర్కొ న్నారు. జిల్లాలోని దళితులు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరు కావాలని ఆయన కోరారు.

వేంకటేశ్వర మండల సమాఖ్య కార్యవర్గం

వాంకిడి: మండల కేంద్రంలోని ఐకేపీ కార్యాలయంలో శనివారం వేంకటేశ్వర మండల సమాఖ్య నూతన కార్యవర్గాన్ని ఎ న్నుకున్నట్లు ఐకేపీ ఏపీఎం మహేష్ తెలిపారు. అధ్యక్షుడిగా కుమరం లేతుబాయి, ఉపాధ్యక్షులుగా మురుమురు శైలజ, కార్యదర్శి కోమ్రోజీ విమల, సంయుక్త కార్యదర్శిగా మడావి భాగుబాయి, కోశాధికారి సీడాం తారాబాయిలను ఎన్నుకున్నట్లు ఆయన పేర్కొన్నారు. నతనంగా ఏర్పాటయిన మండల సమాఖ్య స్వయం సహాయక సంఘాల బలోపేతానికి కృషి చేయాలని ఆయన సూచిం చారు. కార్యక్రమంలో ఏసీ మహితకుమారి, సీసీలు వేణుగోపాల్, విఠల్, భీంరావు, శ్యాంరావు తదితరులు పాల్గొన్నారు.

'అంబేద్కర్‌ను తక్కువ చేసి మాట్లాడడం సరికాదు'



మాట్లాడుతున్న అంబేద్కర్ సంఘం నాయకులు

లింగాపూర్: హైదరాబాద్‌లో రెడ్డి హాస్టల్ ప్రారంభోత్సవంలో ముఖ్యమంత్రి కేసీఆర్ భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్‌ను తక్కువ చేసి మాట్లాడడం సరికాదని అంబేద్కర్ మెమోరియల్ అసోసియేషన్ మండల అధ్యక్షుడు కాంబ్లె నాగ్‌సేన్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. భాగ్యరెడ్డి వర్మను అంబేద్కర్ కంటే గొప్పవాడని చెప్పడం సరికాదని తెలిపారు. అంబేద్కర్ కంటే ముందు దళితుల ఉద్దరణకు పాల్పడిన వ్యక్తి అని వ్యాఖ్యానించడం అభ్యంతరకరమని అన్నారు. ఓ వైపు ప్రభుత్వం దళితులను అభివృద్ధి పరస్తు న్నాం అంటూ వారి మధ్య విభేదాలు సృష్టించడం సరైంది కాదని అ న్నారు. కార్యక్రమంలో ఎస్సీ సెల్ కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు మంగ్రె గౌతం, దళిత ఐక్య వేదిక నాయకుడు వాగ్మేర అభిషేక్, అంబేద్కర్ మెమోరియల్ మండల నాయకులు గాయక్వాడ్ వసంత్, దాసరి సురేందర్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

'గిరిజనేతరులకు పహణీలు మంజూరు చేయాలి'

జైనూర్: ఏజెన్సీల్లో 50 సంవత్సరాల ఉంచి పోడు వ్యవసాయం చేసుకుంటున్న గిరిజనేతరులకు పహణీలు మంజూరు చేయాలని గిరిజనేతర సంఘం ఉమ్మడి జిల్లా కార్యదర్శి భుట్టో ఖాన్ డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గిరినులు, గిరిజనేతరుల మధ్య ఎలాంటి భేదాభిప్రాయాలు లేవని చెప్పారు. 1/70 చట్టాన్ని పకడ్బందీగా అమలు చేస్తూనే గిరిజనేతరులకు పహణీలు జారీ చేయాలని కోరారు. సమావేశంలో ఆ సంఘం నాయకులు నాగర్‌గోజె, విశ్వాంబర్, కాంబ్లె దయానంద్, కెంద్రె లక్ష్మణ్, చందు తదితరులు పాల్గొన్నారు.

మట్టి వినాయకుల పంపిణీ

వాంకిడి:మండల కేంద్రంలో శుక్రవారం హ్యూమన్ ఫర్ రైట్స్ సొసైటీ ఆధ్వర్యంలో మట్టివినాయక విగ్రహాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో సొసైటీ సభ్యులు దీపక్‌ముండే, వినోద్, ప్రశాంత్, శాంతిలాల్, రవి, శ్రావన్ తదితరులు పాల్గొన్నారు.

పోలీసుల కవాతు

తిర్యాణి : తిర్యాణి మండల కేంద్రంలో శనివారం పోలీసులు ప్రధాన వీధుల గుండా కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై శ్రీనివాస్ మాట్లాడుతూ జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ఈ కవాతు కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. గణేష్ నవరాత్రి ఉత్సవాలు శాంతియుతంగా నిర్వహించుకోవాలని, ఎలాంటి అవాంచనీయ సంఘటనలకు తావివ్వకుండా నిర్వహకులు జాగ్రత్తలు పాటించాలన్నారు.

మానవహక్కుల వేదిక మహాసభ పోస్టర్ల విడుదల

సిర్పూర్(యూ): మండల కేంద్రంలో శుక్రవారం మానవహక్కుల వేదిక 6వ మహాసభ పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా సంఘం సభ్యుడు కనక భుజంగ్‌రావు మాట్లాడుతూ ఆదిలాబాద్ జిలా కేంద్రంలోని అంబేద్కర్ భవనంలో ఆదివారం మహాసభ నిర్వహించనున్నామని చెప్పారు. ఈ సందర్భంగా చట్టాలు, హక్కులపై అవగాహన కల్పించనున్నామని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు పెందొర్ శంకర్, సర్పంచ్ ఆత్రం ఓంప్రకాష్, మెస్రం భూపతి, కోట్నాక మారుతి, ఆత్రం నాగోరావు, గోడం సెడ్మరావు, కనక మనోహర్, పింటు, సోనేరావు, మోతీరాం, మోహపత్‌రావు తదితరులు పాల్గొన్నారు.



కెరమెరిలో మాట్లాడుతున్న మానవ హక్కుల వేదిక సభ్యులు

● కెరమెరిలో...

కెరమెరి : మానవహక్కుల వేదిక 6వ మహాసభల పోస్టర్లను శనివారం మండలంలో విడుదల చేశారు.ఈ సందర్భంగా సంఘం సభ్యుడు కనక భుజంగ్‌రావు మాట్లాడుతూ ఆదిలాబాద్ జిలా కేంద్రంలోని అంబేద్కర్ భవనంలో ఆదివారం నిర్వహించనున్నామని చెప్పారు. కార్యక్రమంలో నాయకులు ఆత్రం సుగుణ, సభ్యులు పాల్గొన్నారు.



జైనూరు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థులు

23 మంది విద్యార్థులకు అస్వస్థత

జైనూర్ జడ్పీఎస్ఎస్‌లో వికటించిన మధ్యాహ్న భోజనం

జైనూర్ : జైనూర్ జిల్లా ప్రజా పరిషత్ సెకండరీ పాఠశాలలో శనివారం మధ్యాహ్న భోజనం వికటించి 23 మంది విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు. మధ్యాహ్న భోజనం చేసిన విద్యార్థులు 3.30 గంటల సమయంలో తరగతి గదుల్లోనే వాంతులు చేసుకుని అస్వస్థతకు గురయ్యారు. వీరిని స్థానిక 30 పడకల ఆసుపత్రికి తరలించి చికిత్స చేశారు. అస్వస్థతకు గురైన వారిలో ఆరవ తరగతి విద్యార్థులు పవన్, రంగసాయి, హంస, ఏడో తరగతిలో శుభం, పౌర్ణిమ, కిరణ్, భగవాన్, మోహన్, 9వ తరగతిలో దివ్య, 10వ తరగతిలో మెసెజ్, ఉపాధ్యాయులు నరేష్, జయశ్రీ, సుజాతలు అస్వస్థతకు గురయ్యారు. మిర్చి పౌడర్‌తోనే సమస్య తలెత్తి ఉంటుందని వంట నిర్వాహకులు అభిప్రాయపడ్డారు.

నేడు గిరిజన బాలికల డిగ్రీ కళాశాల ప్రారంభం

ఆసిఫాబాద్ రూరల్ : జిల్లా కేంద్రంలోని జిల్లా గిరిజనాభివృద్ధి కార్యాలయం ఆవరణలో నూతనంగా గిరిజన బాలికల డిగ్రీ కళాశాలను ఆదివారం ప్రారంభిస్తున్నట్లు ప్రిన్సిపాల్ సత్యనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీ పురాణం సతీష్, ఎమ్మెల్యే కోవలక్ష్మి, కోనేరు కోనప్ప, ప్రత్యేక ఆహ్వానితులుగా గురుకులాల కార్యదర్శి ఆర్.ఎస్ ప్రవీణ్‌కుమార్, కుమరంభీం, మంచిర్యాల జిల్లాల కలెక్టర్లు చంపాలాల్, ఆర్వీ కర్ణన్‌లు హాజరవుతున్నట్లు తెలిపారు.

సీపీఎస్ విధానం రద్దు చేయాలి

డీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు రమేష్

సిర్పూర్(యు) : ప్రభుత్వ కంట్రిబ్యూటరీ పింఛను విధానాన్ని వెంటనే రద్దుచేసి పాత విధానాన్నే కొనసాగించాలని డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు మడావి రమేష్, జిల్లా ఉపాధ్యక్షుడు ఆత్రం ఆనందరావు డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రంలో వారు విలేకరులతో మాట్లాడారు. 1.20 లక్షల మంది ఉద్యోగ, ఉపాధ్యాయుల కుటుంబాలకు ఈ పింఛను విధానంతో భద్రత లేకుండాపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం ప్రపంచ బ్యాంకు విధానాలకు తలొగ్గి ఈ పింఛను విధానాన్ని అమలు చేస్తోందని ఆరోపించారు. 2004లో రాష్ట్ర ప్రభుత్వం ఏకపక్ష నిర్ణయంతో షేర్ మార్కెట్‌లో డబ్బులు జమ చేస్తున్నారని ఆరోపించారు. ఇటీవల కాలంలో చనిపోయి, పదవీ విరమణ పొందిన ఉద్యోగులకు గ్రాట్యూటీ, పీఎఫ్‌లు అందక ఇబ్బందులు పడుతున్నారని వాపోయారు. ఉపాధ్యాయ సంఘాల పిలుపు మేరకు కలెక్టర్ కార్యాలయాల ఎదుట సెప్టెంబర్ 1న ధర్నా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ధర్నా వాల్ పోస్టర్లను విడుదల చేశారు. ఈ కార్యక్రమానికి ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మికులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు కొట్నాక పాండురంగ్, కనక బుచ్చిరాం, కాంబ్లే కేశవ్, సిడాం నిరంజన్, ఆత్రం మోహన్‌రావు, తోడసం గంగారాం పాల్గొన్నారు.



ధర్నా పోస్టర్లను విడుదలచేస్తున్న డీటీఎఫ్ నాయకులు

సామరస్య వాతావరణాన్ని చెడగొట్టొద్దు

గణేష్ ఐక్య ఉత్సవ మండలి తీర్మానం

ఆంధ్రజ్యోతి, ఆసిఫాబాద్ : ఆసిఫాబాద్‌లో ఎప్పుడూలేని విధంగా పోలీసులు బైండోవర్ల పేరుతో వేధించడం మానుకోవాలని గణేష్ నవరాత్రి ఉత్సవాల ఐక్య సంఘాలు తీర్మానించాయి. శనివారం పట్టణంలోని ప్రేమలాగార్డెన్‌లో హిందూవాహిని ఆధ్వర్యంలో నిర్వహించిన ఉత్సవ సంఘాల ఐక్యకార్యాచరణ కమిటీ సమావేశంలో ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు. కుల, మత వర్గ విభేదాలకు అతీతంగా ఉత్సవాలు జరుపుకోవడంలో ఆసిఫాబాద్‌కు మంచి పేరుందన్నారు. గతంలో ఏనాడూ చిన్న సంఘటన జరగలేదని అలాంటిది జిల్లా ఏర్పాటు తరువాత కొత్తగా బైండోవర్ల పేరుతో వేధింపులకు గురి చేయడం సరైంది కాదని పలువురు ఉత్సవ సంఘాల ప్రతినిధులు అభిప్రాయపడ్డారు.

హిందూ జాగృత సంస్థల పాత్ర అనిర్వచనీయం

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆసిఫాబాద్ మాజీ శాసన సభ్యుడు ఆత్రం సక్కు మాట్లాడారు. ధర్మప్రచారంలో హిందూ జాగృత సంస్థల పాత్ర అనిర్వచనీయమని, సర్వమత సౌభాత్రుత్వానికి మారుపేరుగా నిలుస్తున్న ఆసిఫాబాద్ పట్టణంలో యువకులను బైండోవర్ల పేరుతో వేధించడం మానుకోవాలన్నారు. అసలు ఏ ప్రాతిపదికపై బైండోవర్ కేసులు నమోదు చేసుకోవాలనుకుంటున్నారో పోలీసులు స్పష్టం చేయాలని సూటిగా ప్రశ్నించారు. బైండోవర్లు షరామాములుగా జరిగే తంతగం అన్నట్లుగా మాట్లాడుతున్నారని ఒక్కసారి బైండోవర్ జరిగితే ఇక జీవితాతం పట్టణంలో ఎక్కడ ఎవరు ఎలాంటి అలజడికి పాల్పడినా వీరిని పోలీసుస్టేషన్ల చుట్టు తిప్పుకునే అవకాశం ఉందని గుర్తు చేశారు. దీనిపై ఎస్పీతో మాట్లాడి ఉత్సవాలకు ఎలాంటి విఘాతం కలగకుండా ప్రయత్నిస్తానని హామీ ఇచ్చారు. టీఆర్ఎస్‌కు చెందిన మార్కెట్ కమిటీ చైర్మన్ గందం శ్రీనివాస్ మాట్లాడుతూ బైండోవర్‌లు పెట్టాలని నిర్ణయించిన 15 మందిలో ఏ ఒక్కరిపై ఈగ వాలిన తామే పూర్తి బాధ్యత తీసుకుంటామని ఉత్సవాలు జరిగేనన్ని రోజులు వారిని పోలీసులు తిప్పుకోకుండా చూసే బాధ్యత తమదేనని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా పలువురు యువజన సంఘాల నేతలు పోలీసులు ప్రవర్తనపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. వారి వ్యవహార శైలి ఒక రంగానికి కొమ్ముకాసేలా ఉందంటూ వాపోయారు.

ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు గాదవేణి మల్లేష్, బీజేపీ నాయకులు ఈదులవాడ మారుతి, కిరాణ మర్చంట్ అసోసియేషన్ అధ్యక్షుడు గుండా ప్రమోద్, ప్రముఖ వ్యాపారులు తాటిపెల్లి దిలీప్, పుల్లూరి రవీందర్, రమేష్, పట్టణంలోని గణేష్ మండలీల నిర్వాహకులు, పలు యువజన సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కు, పాల్గొన్న మండలీల నిర్వాహకులు

ఆకట్టుకున్న కవి సమ్మేళనం

ఆసిఫాబాద్ : ఆసిఫాబాద్ పట్టణం రాజేంద్రప్రసాద్ బీఈడీ కళాశాలలో శనివారం తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో నిర్వహించిన కవి సమ్మేళన కార్యక్రమం ఆకట్టుకుంది. ఈ కార్యక్రమానికి సీపీఓ కృష్ణయ్య ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. తెలంగాణ సామాజిక సాహిత్య గ్రామీణ జీవన చిత్రన అంశంపై కవితలు, గేయాల, పద్యాలపై కవిసమ్మేళనాన్ని చేపట్టడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా జిల్లాలోని సుమారు 50 మంది కవులు, కళాకారులు కవి సమ్మేళనంలో పాల్గొని వారి భావ కవితలను వినిపించారు. ఈ కార్యక్రమంలో డీటీడబ్ల్యూఓ కృష్ణనాయక్, మార్కెట్ కమిటీ చైర్మన్ గందం శ్రీనివాస్, తెలంగాణ జాగృతి జిల్లా కన్వీనర్ పర్శ చంద్రశేఖర్, జిల్లాలోని కవులు, కళాకారులు పాల్గొన్నారు.

గణేష్, బక్రీద్ ఉత్సవాలకు పటిష్ట బందోబస్తు

ఎస్పీ సన్‌ప్రీత్‌సింగ్

ఆసిఫాబాద్ రూరల్ : జిల్లాలో వినాయక నవరాత్రోత్సవాలు, బక్రీద్ పండుగల సందర్భంగా సమస్యాత్మక ప్రాంతాల్లో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్ఠమైన చర్యలు తీసుకుంటున్నట్లు ఎస్పీ సన్‌ప్రీత్‌సింగ్ అన్నారు. శుక్రవారం స్థానిక రోజ్‌గార్డెన్‌లో ట్రైనీ కానిస్టేబుల్‌లకు పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. విధుల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు కాగజ్‌నగర్ డీఎస్పీ హబీబ్‌ఖాన్, సీఐ ప్రసాద్‌రావు, ఎస్బీ ఎస్సై శివకుమార్‌లు ట్రైనీ కానిస్టేబుళ్లకు వివరించారు. అనంతరం జిల్లాలోని ఆయా పోలీసుస్టేషన్‌లకు విధులను కేటాయించారు. అంతకు ముందు ఏఆర్ హెడ్‌క్వార్టర్ నుంచి పట్టణంలోని ప్రధానవీధుల్లో రోజ్‌గార్డెన్ వరకు కవాతు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ హబీబ్‌ఖాన్, సీఐలు వినోద్‌రెడ్డి, ప్రసాద్‌రావు, ఎస్సైలు చంద్రశేఖర్, రాజు, ఎస్పీ సీసీ దుర్గం శ్రీనివాస్, ఎస్బీ ఎస్సై శివకుమార్, సాయుధదళ రవాణా అధికారి శ్రీనివాస్, పీఆర్వో మనోహర్ తదితరులు పాల్గొన్నారు.



ఆసిఫాబాద్‌లో కవాతు నిర్వహిస్తున్న ట్రైనీ కానిస్టేబుళ్లు

'ఎస్సీఆర్పీల పాత్ర కీలకం'

ఆసిఫాబాద్ రూరల్ : ఆశ్రమ పాఠశాలలను ప్రతి స్కూల్ కాంప్లెక్స్ రిసోర్స్ పర్సన్ (ఎస్సీఆర్పీ) నెలలో 15 రోజులు విధిగా తనిఖీలు చేసి నివేదికలు ఇవ్వాలని జిల్లా గిరిజనాభివృద్ధి అధికారి కృష్ణనాయక్ అన్నారు. శనివారం కార్యాలయంలో జిల్లాలోని ఎస్సీఆర్పీలతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఎస్సీఆర్పీలు విధిగా పాఠశాలలను పర్యవేక్షించాలన్నారు. విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవన్నారు. ప్రతిరోజు సందర్శించిన పాఠశాలకు సంబంధించిన ఫొటోలను వాట్సాప్ ద్వారా పంపించాలన్నారు. తాను ఏటీడీఓ, పీఎంఆర్‌సీలు ఆకస్మిక తనిఖీలు చేపడతామన్నారు. నిర్లక్ష్యం వహించిన ఉపాధ్యాయులు, ఎస్సీఆర్పీలపై చర్యలు తప్పవన్నారు. కార్యాలయం నుంచి అడిగిన సమాచారాన్ని గడువులోగా ఎస్సీఆర్పీలు సమర్పించాలన్నారు. విద్యార్థుల నమోదు, హరిత హారం విద్యేతర అంశాలపై ఎస్సీఆర్పీలు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏసీఎంఓ పుర్క ఉద్దవ్, జీసీడీఓ శకుంతల, ఎస్సీఆర్పీలు పాల్గొన్నారు.

ఆగని కిడ్నీ వ్యాధి బాధితుల మరణాలు

వంజరిగూడలో మరొకరి మృతి

లింగాపూర్ : మండలంలోని వంజరిగూడలో కిడ్నీ వ్యాధి బాధితుల మరణాలు ఆగడం లేదు. గ్రామంలో ఎవరిని కదిలించిన కన్నీరే ఉబికివస్తోంది. వంజరిగూడ గ్రామంలో కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న రాంచందర్ (52) శుక్రవారం మృతిచెందాడు. రాంచందర్ కొన్ని నెలల నుంచి కిడ్నీ వ్యాధితో బాధపడుతున్నాడు. కుటుంబ సభ్యులు పలు ఆసుపత్రుల్లో చికిత్స చేయించినప్పటికీ ఫలితం లేకుండాపోయింది. ఇదే గ్రామంలో మరో ఎనిమిది మంది కిడ్నీ వ్యాధితో బాధపడుతున్నారు. రాంచందర్ మృతిచెందడంతో వ్యాధిగ్రస్తులు, కుటుంబాల సభ్యులు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు. లింగాపూర్ మండలంలోని లొద్దిగూడ, వంజరిగూడ గ్రామాల్లో కిడ్నీ వ్యాధితో బాధపడుతుండగా ఇటీవల 'తెలంగాణ ఉద్దానం' పేరుతో వరుస కథనాలు ప్రచురితమయ్యాయి. స్పందించిన ప్రభుత్వం, వైద్య ఆరోగ్య శాఖ గ్రామాల్లో వైద్య శిబిరాలు ఏర్పాటు చేసింది.

అందని కిడ్నీ బాధితుల నివేదికలు

వారి నుంచి రక్తనమునాలు సేకరించారు. వైద్యశిబిరాలు ఏర్పాటు చేసి నెల రోజులు గడుస్తున్నా ఇప్పటి వరకు రోగులకు సంబంధించి నివేదికలు అందలేదు. నివేదికల ఆధారం గా వైద్యం అందిస్తామన్న వైద్యాధికారులు ఇప్పటి వరకూ జాడ లేకుండా పోయారు. దీంతో నివేదికలు రాక, వైద్యం అందక ఆందోళనల్లో కొట్టుమిట్టాడుతున్నారు. బాధితులను పట్టించుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు. తమకు ఉన్న ఆస్తులను అమ్మి వైద్యం చేసుకుంటున్నారు. ప్రభుత్వపరంగా తమకు వైద్య సేవలు అందేలా చూడాలని కోరుతున్నారు.



రాంచందర్ మృతదేహం

దినఫలాలు

అదృష్టసంఖ్యలు: 1, 9

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): ఆర్థిక విషయాల్లో సన్నిహితుల సహకారం లభిస్తుంది. మెడికల్ క్లెయిములు మంజూరవుతాయి. పెట్టుబడులు లాభిస్తాయి. వైద్యం, పరిశ్రమలు, హోటల్ రంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరం.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): స్పెక్యులేషన్లు లాభిస్తాయి. ప్రియతముల కోసం విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. శుభకార్యాల్లో పాల్గొంటారు. శ్రీవారు, శ్రీమతి విషయాల్లో శుభపరిణామాలు సంభవం.

మిథునరాశి: (మే21-జూన్21): పరిశ్రమలు, వ్యవసాయం, రిటైల్ రంగాల వారికి ప్రోత్సాహకరం. కుటుంబ సభ్యుల ఆరోగ్యం మెరుగవుతుంది. వృత్తి, వ్యాపారాల్లో శుభపరిణామాలు చోటుచేసుకుంటాయి. రియల్ ఎస్టేట్ రంగంలోని వారికి శుభప్రదం.

కర్కాటకరాశి: (జూన్22-జూలై23): సంకల్పం నెరవేరుతుంది. స్టేషనరీ, ఏజెన్సీలు, రవాణా, విద్యా సంస్థలకు చెందిన వారు సృజనాత్మకంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు. ప్రేమానుబంధాలు బలపడతాయి. విద్యార్థులకు శుభప్రదం.

సింహరాశి: (జూలై24-ఆగస్ట్23): రియల్ ఎస్టేట్, నిర్మాణ రంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరం. కుటుంబ సభ్యుల కోసం విలువైన కొనుగోలు చేస్తారు. ఆర్థిక విషయాలను సమీక్షించుకుంటారు.

కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): ప్రయాణాలు, చర్చలకు సంబంధించి ముఖ్య నిర్ణయాలు తీసుకుంటారు. సోదరీసోదరుల విషయాల్లో శుభపరిణామాలు సంభవం. విద్యార్థులు ప్రోత్సాహకరం. ఒక సమాచారం ఉల్లాసం కలిగిస్తుంది.

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): పొదుపు పథకాలు, పెట్టుబడులకు సంబంధించిన సమాచారం సేకరిస్తారు. సినీ, రాజకీయ రంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరం. దీర్ఘకాలిక పెట్టుబడులు లాభిస్తాయి. సంకల్పం నెరవేరుతుంది.

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): ఉన్నత విద్య, విదేశీవ్యవహారాలకు అనుకూలం. రాజకీయ, సినీ రంగాల వారు గతాన్ని సమీక్షించుకుంటారు. ప్రయాణాలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలు, చర్చలు ఆనందం కలిగిస్తాయి. పెట్టుబడుల్లో జాగ్రత్త అవసరం.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): సినీ, రాజకీయ రంగాల వారు గౌరవ మన్ననలు అందుకుంటారు. పెద్దల సహకారంతో ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాల్లో సత్ఫలితాలు సాదిస్తారు. ప్రముఖును కలుసుకుంటారు.

మకరరాశి(డిసెంబర్22-జనవరి21): ఆర్థికపరమైన సమావేశాలు, చర్చలు ఫలిస్తాయి. బంధుమిత్రులతో వేడుకల్లో పాల్గొంటారు. సంకల్పం నెరవేరుతుంది. సహకార సంఘాలు, యూనియన్‌లకు చెందిన పనుల్లో లక్ష్యాలు సాధిస్తారు.

కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): ఇంక్రిమెంట్లు అందుకుంటారు. వ్యాపార రంగంలోని వారికి ఆర్థికంగా లాభిస్తుంది. పింఛన్, బీమా, మ్యూచ్యువల్ ఫండ్ రంగాల వారికి ప్రోత్సాహకరం. రుణ ప్రయత్నాల్లో పెద్దల సహకారం లభిస్తుంది.

మీనరాశి:(ఫిబ్రవరి19మార్చి20): వేడుకలు, శుభకార్యాల్లో కీలక పాత్ర పోషిస్తారు. శ్రీవారు, శ్రీమతి విషయాల్లో శుభపరిణామాలు సంభవం. న్యాయం, బోధన, కమ్యూనికేషన్ రంగాల వారికి ప్రోత్సాహకరంగా ఉంటుంది. సంకల్పం నెరవేరుతుంది.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

డిగ్రీ, పీజీ కళాశాలల బంద్ విజయవంతం

● కేయూకు అనుబంధంగా కళాశాలలను కొనసాగించాలని విద్యార్థుల డిమాండ్ ● నస్పూర్‌లో రౌండ్ టేబుల్ సమావేశం



తరగతులు బహిష్కరించిన ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు

మంచిర్యాల రూరల్: మంచిర్యాల జిల్లా కేంద్రంలో డిగ్రీ, పీజీ కళాశాలలను కేయూలోనే కొనసాగించాలని, శాతవాహన యూనివర్సిటీలో కలపవద్దని చేపట్టిన కళాశాలల బంద్ శనివారం ఐక్య విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో విజయవంతమైంది. ప్రభుత్వ, ప్రైవేట్ డిగ్రీ, పీజీ కళాశాలలకు చెందిన విద్యార్థులు బంద్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఐక్య విద్యార్థి సంఘాల నాయకులు మాట్లాడారు. మంచిర్యాల, కుమరం భీం జిల్లాల పరిధిలోని డిగ్రీ, పీజీ కళాశాలను కేయూకు అనుబంధంగానే కొనసాగించాలని పేర్కొన్నారు. శాతవాహన యూనివర్సిటీలోకి మార్చడానికి రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు వారు పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం యూనివర్సిటీలోని ప్రొఫెసర్లను భర్తీ చేయకుండా కాలయాపన చేస్తోందని ఆరోపించారు. యూనివర్సిటీలను అభివృద్ధి చేయాలంటే నిధులను, గ్రాంట్స్‌ను ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. ప్రభుత్వం ప్రైవేటు కాలేజీల నుంచి వచ్చే ఆదాయంతో యూనివర్సిటీలను నడుపాలనుకోవడం సిగ్గుచేటన్నారు. కార్యక్రమంలో ఐక్య విద్యార్ది సంఘాల నాయకులు తోట రాజేష్, అరిగెల తిరుమల్‌రావు, చిప్పకుర్తి శ్రీనివాస్, అనపర్తి యువరాజ్, వేముల కిరణ్, చంద్రగిరి నరేష్, జుమ్మిడి గోపాల్, ఎస్‌కే సల్మాన్, నల్ల నాగేంద్రప్రసాద్, మిట్టపల్లి రంజిత్‌రావు, రామటెంకి సుధాకర్, గరిగెల రాజేష్, పాల్గొన్నారు.

నస్పూర్: మంచిర్యాల, కుమరం భీం జిల్లాల కాలేజీలను కాకతీయ యూనివర్సిటీ పరిధిలోనే కొనసాగించాలని నేతలు డిమాండ్ చేశారు. నస్పూర్ మండలంలోని సుమంగళి ఫంక్షన్ హాల్‌లో శనివారం అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఎబీవీపీ) ఆధ్వర్యంలో రౌండ్ టెబుల్ సమావేశం జరిగింది.

ఈ సమావేశంలో జిల్లా ప్రముఖ్ డేగ రవీందర్, జిల్లా కన్వీనర్ అశ్విన్‌రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం తీ సుకున్న నిర్ణయం వలన మంచిర్యాల, కు మరం భీం జిల్లాలకు తీరని అన్యాయం జరుగుతోందన్నారు. కాకతీయకు రాష్ట్రంలోనే రెండవ అతి పెద్ద యూనివర్సిటీగా పేరుందని, నాలుగు దశాబ్దాల చరిత్ర కలిగిన యూనివర్సిటీని కాదని శాతవాహనకు మార్చడం సరైందికాదన్నారు. రెండు జిల్లా విద్యార్థుల మనోభావాలకు అనుగుణంగా కాకతీయ యూనివర్సీటీ పరిధిలోనే కొనసాగించాలని డిమాండ్ చేశారు. రౌండ్ టేబుల్ సమావేశంలో ఏబీవిపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బోగె ప్రశాంత్, జిల్లా నాయకులు సాయికృష్ణ, వంశీ, విలాస్, యాదగిరి, నరేష్, వినయ్, సతీష్ పాల్గొన్నారు.

శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టులో పెరుగుతున్న నీటిమట్టం

● ఇన్‌ఫ్లో 25,465 క్యూసెక్‌లు ● ప్రస్తుత నీటి మట్టం 12.86 టీఎంసీలు

మంచిర్యాల రూరల్: శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టులో నీటి మట్టం పెరుగుతోంది. ఎగువన కురుస్తున్న వర్షాల కారణంగా ప్రాజెక్టులోకి భారీగా వరద నీరు వచ్చి చేరుతోంది. ప్రాజెక్టులోకి ఇన్‌ఫ్లో 25,465 నమోదైంది. ప్రాజెక్టు యొక్క పూర్తి స్థాయి నీటిమట్టం 148 మీటర్లు కాగా ప్రస్తుతం ప్రాజెక్టులో 145. 10 మీటర్లు నీటి మట్టం ఉంది. ఎగువన మరిన్ని వర్షాలు కురిస్తే ప్రాజెక్టు నీటి మట్టం పెరిగే అవకాశం ఉంది. ప్రాజెక్టు పూర్తి స్థాయి నీటి మట్టం 20.175 టీఎంసీలు కాగా ప్రాజెక్టులో 12.8641 టీఎంసీల నీరు ఉంది.


శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్ట్

నిరుద్యోగ యువతకు ఉచిత శిక్షణ

కాసిపేట: మంచిర్యాల జిల్లాలోని నిరుద్యోగ యువతీ, యువకులకు ఉచిత శిక్షణ తరగతులను నిర్వహిస్తున్నట్లు డీటీడీఓ మడావి గంగారాం ఒక ప్రకటనలో తెలిపారు. ఇటీవల కాలంలో ప్రభుత్వ రంగ సంస్థల్లో నియామకం కోసం చేపడుతున్న ఉద్యోగాల గురించి ఉచిత శిక్షణ తరగతులను ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు.

ఇంటర్మీడియట్ పాస్ అయిన యువతీ యువకులకు అక్టోబర్ 6లోపు మంచిర్యాల జిల్లా కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలి. ఎస్టీలకు 75 సీట్లు, ఎస్సీలకు 15, బీసీలకు 10 సీట్లు అందుబాటులో ఉన్నాయన్నారు. అర్హత పరీక్షల్లో ఎంపికైన వారికి నెల రోజుల పాటు ఉట్నూరులో ఉచిత శిక్షణ తరగతులు ఉంటాయన్నారు.

'ప్రతి చిన్నారికీ ఎంఆర్ టీకా వేయించాలి'

●రాష్ట్ర పరిశీలకుడు వివేక్ పరదేశి

కోటపల్లి : 15 సంవత్సరాలోపు వయస్సు ఉన్న ప్రతి చిన్నారికీ ఎంఆర్ టీకా వేయాలని డబ్ల్యూహెచ్ఓ రాష్ట్ర పరిశీలకుడు వివేక్ పరదేశి అన్నారు. శనివారం కోటపల్లిలోని అంగన్‌వాడీ కేంద్రంలో మీజిల్స్, రుబెల్లా టీకా కార్యక్రమాన్ని పరిశీలించారు. టీకాలు ఎలా వేస్తున్నారు.? సిబ్బంది ఎంత మంది విధుల్లో ఉన్నారు, ఎంత మేరకు లక్ష్యం నెరవేరింది, వైద్య సిబ్బంది చేపడుతున్న ప్రోత్సాహం ఎలా ఉంది.? అనే దానిపై ఆయన ప్రశ్నించారు.

చిన్నారులకు టీకాలు వేసే కార్యక్రమాన్ని చూసి వైద్య సిబ్బందికి పలు సూచనలు చేశారు. టీకాలపై ఎలాంటి అపోహలు వద్దని 9 నెలల వయస్సు ఉన్న చిన్నారి దగ్గర నుంచి 15సంవత్సరాల లోపు పిల్లలకు టీకా వేయించాలని ఇందు కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలు, ఆరోగ్య కేంద్రాల్లో సెప్టెంబర్ 23 వరకు టీకాల కార్యక్రమం కొనసాగుతుందన్నారు. ఒక్క చిన్నారి కూడా తప్పిపోకుండా లక్ష్యం నెరవేర్చాలన్నారు. కార్యక్రమంలో సబ్ యూనిట్ అధికారి సత్తయ్య, సూపర్‌వైజర్ జ్యోతి, అంగన్‌వాడీ కార్యకర్తలు సులోచన, రాజమణి, పాల్గొన్నారు.

అలరించిన జానపద జాతర

● జిల్లా నలుమూలల నుంచి హాజరైన కళాకారులు ● నృత్యాలతో భారీ ఊరేగింపు




డోలు వాయిస్తూ ర్యాలీ తీస్తున్న కళాకారులు, భజన చేస్తున్న కళాకారులు

మంచిర్యాల టౌన్: శనివారం రాత్రి మంచిర్యాల జిల్లా కేంద్రంలోని జడ్పీ బాలుర ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో ఏర్పాటు చేసిన జానపద జాతర ఆధ్యంతం ప్రేక్షకులను అలరించింది. జిల్లా నలుమూలల నుంచి హాజరైన కళాకారులు తమ కళలతో శ్రోతలను అలరింపజేశారు. ప్రపంచ జానపద దినోత్సవం సందర్భంగా తెలంగాణ రాష్ట్ర, భాషా, సాంస్కృతిక శాఖ సంయుక్త ఆధ్వర్యంలో జానపద జాతర ఏర్పాటు చేశారు. ముందుగా స్థానిక బెల్లంపల్లి చౌరస్తా నుంచి వేదిక వద్దకు కళాకారులు ఆటపాటలతో వివిధ రకాల వాయిద్యాలతో భారీ ఊరేగింపు నిర్వహించారు. అనంతరం జానపద నృత్యనాటికలు ప్రేక్షకులను అమితంగా ఆకట్టుకున్నాయి. భాగవతం, రామాయణం నుంచి ప్రధర్శించిన పలు నృత్యరూపాలు ప్రేక్షకుల మనసును రంజింపజేశాయి. చిరుతల రామాయణం, ఒగ్గు కథలు, యక్షగానం ఆకట్టుకున్నాయి.

● **కళలను కాపాడుకోవాలి..**

జాతర ప్రారంభోత్సవానికి మంచిర్యాల ఆర్డీఓ శ్యామలాదేవి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ సాధనలో కళాకారుల పాత్ర అమోఘమన్నారు. వారి కృషిని గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం కళాకారులకు నెలసరి పారితోషకం అందజేయడం అభినందనీయమన్నారు. ప్రత్యేకంగా కళాకారులకు పెన్షన్ మంజూరు చేసిన ఘనత ఈ ప్రభుత్వానిదే అన్నారు. కళలు రూపుమాపిపోకుండా ప్రతి ఒక్కరూ ప్రోత్సాహం అందించాలని విజ్ఞప్తి చేశారు.

సేవా సమితి ఆధ్వర్యంలో ఆర్మీ ర్యాలీ కోసం శిక్షణ

శ్రీరాంపూర్: సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో ఆర్మీ ర్యాలీ కోసం ప్రత్యేక శిక్షణ ఇస్తామని డీవైజీఎం పర్సనల్ చిత్తరంజన్‌కుమార్ పేర్కొన్నారు. శనివారం ఆయన శ్రీరాంపూర్‌లో విలేకరులతో మాట్లాడారు. నవంబర్ 1నుంచి 10వ తేదీ వరకు కరీంనగర్‌లో జరిగే ఆర్మీ ర్యాలీ ఉంటుందన్నారు. ఇందులో పాల్గొనే అభ్యర్థులు సెప్టెంబర్ 1నుంచి అక్టోబర్ 16వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోవాలన్నారు. సింగరేణి కార్మికుల, రిటైర్డు కార్మికుల పిల్లలు, సంస్థ ద్వారా ఇండ్లు, భూములు కోల్పోయిన వారి పిల్లలు అర్హులన్నారు.

వేతన పెరుగుదల 20 శాతానికి కుదింపు

● 4 శాతం అలవెన్స్ ఇచ్చి బేసిక్‌లో కోత ● ఎంఓయూ చేసుకోకుండానే సమావేశం వాయిదా ● 29, 30న డ్రాఫ్ట్ కమిటీ, 31న జేబీసీసీఐ సమావేశం

(ఆంధ్రజ్యోతి - మంచిర్యాల):

సింగరేణి కార్మికుల వేతనం 21 శాతం నుంచి 20 శాతానికి కుదించారు. జూలై 1, 2016 నుంచి అమలు కావాల్సిన పదో వేతన ఒప్పందం కోసం సింగరేణి సహా దేశంలోని మొత్తం మూడున్నర లక్షల మంది కార్మికులు ఎదురుచూస్తున్నారు. ఈనెల 17, 18, 19 తేదీలలో రాంచీలో జరిగిన చర్చలలో 21 శాతం బేసిక్, వీడీఏ, ఎఫ్‌డీఏ, అటెండెన్స్ బోనస్‌పై వేతన పెరుగుదల ఉంటుందని నిర్ణయించారు. కనీస పెంపు ప్రయోజనం 21 శాతం అయితే రూ.5,143.98 ఉంటుంది. ఇప్పుడు 20 శాతం అన్నారు కాబట్టి ఆ ప్రయోజనం కేవలం రూ.4899.03 ఉంటుంది. దీనికి జాతీయ సంఘాలు అంగీకరించాయి. 4 శాతం ప్రత్యేక అలవెన్స్ ఇచ్చినట్టే ఇచ్చి ఇస్తామన్న 21 శాతం పెంపు నుంచి ఒక శాతం కోత విధించారు. ఇకపోతే అండర్‌గ్రౌండ్ అలవెన్స్ తేది 30, జూన్ 2016 పైన 12 శాతం మీద లెక్కచేసి దాని మీద 20 శాతం పెంచి ఇస్తారని, హెచ్‌ఆర్‌ఏ జూలై 1, 2016 నుంచి ఇప్పుడున్నదానిపై 2 శాతం అలాగే మున్సిపాలిటీలలో 10 శాతం ఇవ్వడానికి, మెడికేర్ స్కీం కింద రూ.18 వేలు ఒక్కొక్క కార్మికుని తరఫున యాజమాన్యం కలపడానికి కార్మికుల నుంచి రూ.40 వేలు రికవరీ చేసి ఒక బోర్డును ఏర్పాటు చేసి రిటైర్డ్ అయిన తర్వాత కార్పొరేట్ వైద్యం కల్పించడానికి ఒప్పుకున్నారు. పెన్షన్ ఫండ్ కోసం 7 శాతం కార్మికుని వేతనం నుంచి 7 శాతం యాజమాన్యం కలిపి మొత్తం 14 శాతం సెప్టెంబర్ 1, 2017 నుంచి జమ చేయడానికి అంగీకరించారు. దీనిపై గురువారం అర్థరాత్రి వరకు చర్చలు జరిపి శుక్రవారానికి సమావేశాన్ని వాయిదా వేశారు. సమావేశంలో తిరిగి చర్చలకు ప్రతిష్ఠంభన ఏర్పడింది. 29, 30 తేదీలలో జేబీసీసీఐ డ్రాఫ్ట్ కమిటీ సమావేశం రాంచీలో ఏర్పాటు చేశారు. ఈనెల 31న పూర్తి స్థాయి జేబీసీసీఐ సమావేశం కోల్‌కతాలో జరగనుంది.

● 8వ పాయింట్‌లో వచ్చిన అభ్యంతరం..

డ్రాఫ్ట్, ఎంఓయూ కోసం మొత్తం సిద్ధం చేసిన యాజమాన్యం ఎనిమిదో పాయింట్‌లో ఏడు రోజుల పని దినాల పాయింట్‌ను చేర్చింది. ఇంతేకాకుండా వీక్లీ ఆఫ్ (ప్లేడే)లో పనిచేస్తే అదనపు అలవెన్స్‌ను రెండు రోజుల వేతనం కింద ఇచ్చే పద్ధతిని బంద్ చేయడానికి ప్రతిపాదించింది. అంతేకాకుండా అటెండెన్స్ బోనస్ పది శాతం బేసిక్‌పై భౌతికంగా కార్మికుని హాజరును బట్టి ఉపరితలంలో 22 రోజులు, భూగర్భగనిలో 18 రోజులు ప్రతీ నెలా తప్పనిసరి అనే నిబంధన విధించారు. 16 హాజర్లు నెలలో ఉంటేనే భూగర్భ అలవెన్సులు చెల్లిస్తారు. హాజరుపై 20 శాతం ఉత్పాదకత వంటి నిబంధనలను యాజమాన్యం జోడించింది. దీంతో ఎంఓయూ చేసుకోలేదు. దీంతో సమావేశాన్ని ఈనెల 31కి వాయిదా వేశారు.

● రాజీ ప్రసక్తి లేదు..

- వాసిరెడ్డి సీతారామయ్య, ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి



కేంద్ర ప్రభుత్వ కార్మిక విధానాల వల్లే బొగ్గుగని కార్మికుల వేతనాల పెరుగుదల ఆ లస్యం అవుతున్నది. వేల కోట్ల రూ పాయలు పన్నులు, డివిడెంట్లు, రాయల్టీలు తీసుకుంటూ లాభాలలో ఉన్న సంస్థలలో వేతనాలు పెంచకపోవడం దారుణం. అందుకే పోరాడుతున్నాం. కార్మికవర్గానికి న్యాయం చేయాలనే తపన పడుతున్నాం. రాజీ ప్రసక్తి లేదు.

● ఒత్తిడి తీసుకువస్తున్నాం..

- మందనర్సింహారావు, సీఐటీయూ ప్రధాన కార్యదర్శి



జీతాల పెరుగదల కోసం యాజమాన్యంపై ఒత్తిడి తీసుకుని వస్తున్నాం. కార్మిక వ్యతిరేకంగా ప్రభుత్వం వ్యవహరిస్తోంది. బొగ్గుగని కార్మికుల పట్ల ఏమాత్రం కేంద్రానికి ప్రేమ లేదు. నెలల తరబడి నిర్ణయాలు తీసుకోవడంలో జాప్యం చేస్తున్నారు. ఏడు రోజుల పని దినాలను అ మలు చేయడం కోసం కుట్ర పన్నుతున్నారు. దీనిని మేము పూర్తిగా వ్యతిరేకిస్తున్నాం. ఈనెల 31న జరగబోయే పూర్తిస్థాయి జేబీసీసీఐ సమావేశంలో కార్మికుల కు అనుకూలమైన ఒప్పందం చేసుకోవడానికి ఒత్తిడి చేస్తాం.

అంతర్గత కుమ్ములాటలతో కాలం వెల్లదీసిన టీబీజీకేఎస్

● హెచ్‌ఎంఎస్ ప్రధాన కార్యదర్శి రియాజ్ అహ్మద్



కాసిపేట గేట్ మీటింగ్‌లో మాట్లాడుతున్న రియాజ్ అహ్మద్

కాసిపేట: గుర్తింపు సంఘం టీబీజీకేఎస్ అంతర్గత కుమ్ములాటలతోనే పదవీ కాలం ముగించుకుందని హెచ్‌ఎంఎస్ ప్రధాన కార్యదర్శి రియాజ్ అహ్మద్ అన్నారు. శనివారం మందమర్రి డివిజన్ పరిధిలోని కాసిపేట గని గేట్ మీటింగ్‌కు అతిథిగా హాజరై మాట్లాడుతూ గతంలో గెలిచిన ఐఎన్‌టీయూసీ, ఏఐటీయూసీ కార్మిక సంఘాలు కార్మికులకు చేసింది ఏమీ లేదన్నారు. టీబీజీకేఎస్ వారసత్వ ఉద్యోగాలు ఇస్తామని చెప్పి కార్మికులకు తీరని నష్టం చేసిందన్నారు. ఈ సారి గుర్తింపు సంఘం ఎన్నికల్లో కార్మికులందరు హెచ్‌ఎంఎస్‌ను బలపర్చాలని ఆయన కోరారు. కార్యక్రమంలో హెచ్‌ఎంఎస్ మందమర్రి ఏరియా ఉపాధ్యక్షుడు భోనాల శ్రీనివాస్, కేంద్ర కార్యదర్శి జీవన్ జోయెల్, నాయకులు మణిరాంసింగ్, శ్రీనివాస్‌రెడ్డి, సుధర్శన్, లక్ష్మణ్, అల్తాఫ్, శ్రీనివాస్, మోహినోద్దీన్, రాంమోహన్ పాల్గొన్నారు.

● లాభాలను తక్కువ చేసి..

గోదావరిఖని: సింగరేణి యాజమాన్యం 2016-17 ఆర్థిక సంవత్సరం లాభాలను తక్కువ చేసి చూపించడం సరికాదని హెచ్‌ఎంఎస్ ప్రధాన కార్యదర్శి రియాజ్ అహ్మద్ అన్నారు. శనివారం స్థానిక సింగరేణి ఏరియా ఆసుపత్రిలో గేట్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా రియాజ్ మాట్లాడుతూ గత ఏడాది కంటే రెండు లక్షల టన్నులు ఉత్పత్తి అదనంగా సాధించినప్పటికీ లాభాలు మాత్రం తక్కువ వచ్చాయని ప్రకటించడంలో ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. సమావేశంలో నాయకులు యాదగిరి సత్తయ్య, దార సుశీల, షబ్బీర్ అహ్మద్, దశరథంగౌడ్, వీరస్వామి, రమేష్, గంగారాం, శ్రీనివాస్, రామలక్ష్మి, విజయలక్ష్మి, సునీత,విజయ్, జమీర్, రాంచందర్ పాల్గొన్నారు.

31న పదవీ విరమణ చేయనున్న సీఐఎల్ సీఎండీ

ఆంధ్రజ్యోతి, మంచిర్యాల: ప్రస్తుత కోలిండియా సీఎండీ, ఐఏఎస్ అధికారి సుతీర్థ భట్టాచార్య ఈనెల 31న పదవీ విరమణ గావించనున్నారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణకు సంబంధించి 1985 ఐఏఎస్ క్యాడర్ అయిన భట్టాచార్య రాష్ట్రంలో కీలకమైన డిపార్ట్‌మెంట్‌లలో కార్యదర్శి, ప్రిన్సిపాల్ కార్యదర్శి హోదాలలో పనిచేశారు. సింగరేణిలో సీఎండీగా, విద్యుత్ శాఖలో అటు ఇరిగేషన్ విభాగంలో, నిజాం షుగర్స్‌లో, కమిషనర్ ఆఫ్ ఇండస్ట్రీస్‌లలోనూ పనిచేశారు. 2014లో కోలిండియా సీఎండీగా ఎంపికయ్యారు.ఆయన పదవీ విరమణ కాకముందే బొగ్గుగని కార్మికుల పదవ వేతన ఒప్పందం జరగాలని పట్టుదలతో ఉన్నారు. దీంతో ఈనెల 31కి కోలిండియాలోనే జేబీసీసీఐ-10 సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఇదే రోజు ఆయనకు వీడ్కోలు సమావేశం ఉంటుందని సమాచారం.

వేతన ఒప్పందంలో జాతీయ సంఘాలు విఫలం

తాండూర్: 10వ వేతన ఒప్పందంలో జాతీయ సంఘాలు ఘోరంగా విఫలమయ్యాయని టీబీజీకేఎస్ ఏరియా కార్యదర్శి మంగీలాల్ విమర్శించారు. శనివారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. జాతీయ సంఘాలు లోపాయికారి ఒప్పందం చేసుకొని కార్మికులకు నష్టం చేకూర్చాయన్నారు. ఏడు రోజుల పని దినాలను తాము వ్యతిరేకిస్తున్నామన్నారు. సమావేశంలో నాయకులు సంపత్, వెంకటేష్, రాజాబాబు, నర్సయ్య, యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

'బదిలీ వర్కర్లకు న్యాయం చేయడంలో విఫలం'

శ్రీరాంపూర్: ఏఐటీయూసీ బదిలీ వర్కర్లను పర్మినెంట్ చేయడలో తీరని అన్యాయం చేసిందని హెచ్‌ఎంఎస్ ఉపాధ్యక్షుడు పేరం రమేష్ పేర్కొన్నారు. శనివారం శ్రీరాంపూర్‌లోని ఆర్కె-5గని గేట్ మీటింగ్‌లో పాల్గొని మాట్లాడారు. కార్మికుల సమస్యలపై హెచ్‌ఎంఎస్ చిత్తశుద్ధితో ఉందన్నారు. కార్యక్రమంలో కేంద్ర ఉపాధ్యక్షుడు యాదగిరి సత్తయ్య, బిక్షపతి, కరీముల్లా, తిరుపతిగౌడ్, పొగాకు రమేష్, ముప్పారపు రాజేంద్రప్రసాద్, వినయ్‌కుమార్, గడ్డం మల్లయ్య, బుచ్చిరెడ్డి, కొమ్ము వెంకన్న, కాల్వ శ్రీనివాస్, అశోక్‌కుమార్, నూనేటి శ్రీనివాస్ పాల్గొన్నారు.

వివిధ ఏరియాల్లో పోలింగ్ బూత్‌ల పరిశీలన

శ్రీరాంపూర్: సింగరేణిలో అక్టోబర్ 5న జరిగే గుర్తింపు సంఘం ఎన్నికల సందర్భంగా శనివారం శ్రీరాంపూర్ ఇన్‌చార్జి జీఎం సత్యనారాయణ పోలింగ్ బూత్‌లను పరిశీలించారు. ఏరియాలోని వివిధ గనులు, విభాగాల్లో పోలింగ్ బూత్‌ల ఏర్పాటుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అధికారులకు సూచనలు చేశారు. ఆర్కె-5, ఆర్కె-6, ఆర్కె-7, ఆర్కెన్యూటెక్, స్టోర్స్, వర్క్‌షాప్, ఎస్సార్పీ-1, ఓసీపీలో పోలింగ్ బూత్‌ల ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో కార్మికులు ఓట్లు వేసేందుకు పోలింగ్ బూత్‌లు అనుకూలంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో డీవైజీఎం పర్సనల్ చిత్తరంజన్‌కుమార్, పర్సనల్ మేనేజర్ కిరణ్‌కుమార్, గని మేనేజర్ సత్యనారాయణ, సెక్యూరిటి అధికారి షఫీ, పీఎం తుకారాం, పీఆర్‌ఏ సంపత్‌కుమార్ పాల్గొన్నారు.

రామగిరి: సింగరేణి సంస్థ ఆర్జీ-3, ఏపీఏలో నిర్వహించే సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికల ఏర్పాట్లను శనివారం ఆర్జీ-3 ఎస్వోటూ జీఎం శ్రీనివాస్ పరిశీలించారు. అక్టోబర్ 5న నిర్వహించే ఎన్నికలకు గాను ఆర్జీ-3, ఏపీఏలలో 5500 కార్మికుల ఓట్లు ఉన్న నేపథ్యంలో ఎన్నికలకు సంబంధించిన పోలింగ్ బూత్‌ల ఏర్పాట్లను పరిశీలన జరిపారు. జిడికే 10వ గనిలో 1051 ఓట్లు ఉండగా వారికి ఫీట్ కార్యాలయం వద్ద, ఏఎల్‌పిలో 1335 మంది కార్మికులు తమ ఓటు హక్కును వినియోగించుకొనేందుకు నూతనంగా నిర్మాణం చేపట్టిన వెల్ఫేర్‌సెక్షన్ కార్యాలయంలో రెండు బూత్‌లను ఏర్పాటు చేయనున్నట్లు ఎస్వో తెలిపారు. ఆర్జీ-3, జీఎం ఆఫీస్, ఎస్అండ్‌పీసీ, ఎమ్‌విటిసీ కార్యాలయాల్లో పనిచేసే ఉద్యోగులకు ఎస్అండ్‌పీసీ కార్యాలయంలో బూత్ ఏర్పాటు చేయనున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో డీజీఎం (సివిల్) నాగేశ్వర్‌రావు, పర్సనల్ మేనేజర్ శ్రీనివాస్, ఎస్ఎస్‌వో లక్ష్మీనారయణ, సీనియర్ పీవో మారుతీ పాల్గొన్నారు.



శ్రీరాంపూర్‌లో పోలింగ్ కేంద్రాలను పరిశీలిస్తున్న అధికారులు

యైటింక్లయిన్‌కాలనీ: గుర్తింపు సంఘం ఎన్నికల నిర్వహణకు ఆర్జీ-3 డివిజన్ ఓసీపీ -1లో పోలింగ్ బూత్‌ల ఏర్పాట్లను శనివారం అధికారులు పరిశీలించారు. ఆర్జీ-3, ఏపీఏ డివిజన్లలో 5,500 మంది ఓటర్లు ఉండగా ఓసీపీ-1 ప్రాజెక్టులో 1527 మంది ఉన్నారు. వీరు ఓట్లు వేయడానికి వీలుగా ప్రాజెక్టులో రెండు పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయడానికి అధికారులు నిర్ణయించారు. ఆపరేషన్స్ విభాగంలో పనిచేసే కార్మికులకు డ్రాగ్‌లైన్ సెక్షన్‌లో, సీహెచ్‌పీ, నాన్‌ఆపరేషన్ విభాగాల్లో పనిచేసే కార్మికుల కోసం పీఓ కార్యాలయం కాన్ఫరెన్స్‌హాల్‌లో పోలింగ్ కేంద్రాలను ఏ ర్పాటు చేయడానికి నిర్ణయించారు. పరిశీలించిన వారిలో ఎస్ఓటూ జీఎం శ్రీనివాసు, సివిల్ డీజీఎం నాగేశ్వరరావు, పర్సనల్ మేనేజర్ శ్రీనివాస్, ఎస్ఎస్ఓ లక్ష్మీనారాయణ ఉన్నారు.

'సూపర్‌వైజర్ల సమస్యల పరిష్కారానికి కృషి'

శ్రీరాంపూర్: శ్రీరాంపూర్ ఏరియాలోని ఎలక్ట్రికల్, మెకానికల్ సూపర్‌వైజర్ల సమస్యల పరిష్కారం కృషి చేస్తామని ఏఐటీయూసీ కేంద్ర కార్యదర్శి ముస్కె సమ్మయ్య పేర్కొన్నారు. శనివారం శ్రీరాంపూర్‌లోని అన్ని గనులు, డిపార్టుమెంట్లను సందర్శించి ఎలక్ట్రికల్, మెకానికల్ సూపర్‌వైజర్లను కలుసుకుని సమస్యలు అడిగి తెలుసుకుని మాట్లాడారు. ఈఅండ్ఎం సూపర్‌వైజర్లకు క్యాడర్‌స్కీం, చార్జిఅలవెన్సు, ఏరియా ఫిక్షేషన్, తదితర హక్కుల సాధనకు కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ నెల 27న శ్రీరాంపూర్‌లోని నర్సయ్య భవన్‌లో బెల్లంపల్లి రీజియన్ ఈఅండ్ఎం సూపర్‌వైజర్ల సమావేశం నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రమంలో కార్యదర్శులు బాజీసైదా, కిషన్‌రావు, ట్రేడ్స్‌మెన్ ఇన్‌చార్జి వేణుమాధవ్, నాయకులు రాజన్న, పోశం, మురళీచౌదరి, ప్రసాదరెడ్డి, నాగభూషణం, శంకరయ్య పాల్గొన్నారు.

'సీఎస్పీ కార్మికుల స్ఫూర్తి అభినందనీయం'

రామకృష్ణాపూర్: మందమర్రి ఏరియాలో రామకృష్ణాపూర్ సీఎస్పీ కార్మికుల లక్ష్యసాధన కోసం పనిచేస్తున్నారని వారి స్ఫూర్తి అభినందనీయమని మందమర్రి ఏరియా జీఎం రాఘవులు అన్నారు. శనివారం సీఎస్పీ ప్రారంభించి 40 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. సీఎస్పీ నుంచి మంచి ఫలితాలు సాధిస్తున్నామని సింగరేణి వ్యాప్తంగా కార్మికులు పెద్ద మొత్తంలో బొగ్గు సరఫరా చేసినందుకు గాను సీఎండీ శ్రీధర్ చేతుల మీదుగా నగదు బహుమతి సాధించామంటే ఇక్కడ పనిచేస్తున్న కార్మికుల స్ఫూర్తేనని తెలిపారు. కార్యక్రమంలో ఏజీఎం మూర్తి, సీఎస్పీ ఎస్ఈ సురేష్, గుర్తింపు సంఘం మందమర్రి ఏరియా ఉపాధ్యక్షులు మేడిపల్లి సంపత్, సీఎస్పీ ఫిట్ కార్యదర్శి శ్రీనివాస్, సీఎస్పీ అధికారులు శివరామకృష్ణా, హరిరామకృష్ణా, గుర్తింపు సంఘం నాయకులు లక్ష్మణ్, ఎల్లయ్య, బొంగోని శంకర్ పాల్గొన్నారు.

'సమస్యల పరిష్కారంలో గుర్తింపు సంఘం విఫలం'

మందమర్రి: కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో గుర్తింపు సంఘం పూర్తిగా విఫలమైందని హెచ్‌ఎంఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు బోనాల శ్రీనివాస్, కేంద్రకమిటి నాయకులు జీవన్‌జోయల్ పేర్కొన్నారు. శనివారం ఏరియాలోని కేకే5 గని వద్ద కార్మికులను కలిసి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈ ఎన్నికల్లో కార్మిక విద్రోహ సంఘాలకు గుణపాఠం చెప్పాలని, కార్మికుల హక్కుల కోసం పోరాడుతున్న తమ యూనియన్‌ను గెలిపించాలన్నారు. తమను గెలిపిస్తేనే కార్మికులకు అన్ని రకాలుగా మేలు జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో హెచ్‌ఎంఎస్ నాయకులు పాల్గొన్నారు.


ఆసిఫాబాద్ దుకాణంలోకి చేరిన వరద నీరు


ఆసిఫాబాద్ ఉర్దూ పాఠశాల ఎదుట...


ఆసిఫాబాద్‌లో రోడ్డుపై వరద నీరు

జోరు వాన


కాగజ్‌నగర్‌లో వర్షానికి జలమయమైన కాలనీలు



ఆసిఫాబాద్ : ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలో శనివారం భారీ వర్షం కురిసింది. ఒక్కసారిగా ఆకాశం మేఘావృతమై ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షం కురియడంతో వ్యాపార, వాణిజ్య సముదాయాలు పూర్తిగా వరద నీటితో జలమయమయ్యాయి. గంటన్నర పాటు ఎడతెరిపి లేకుండా భారీ వర్షం కురియడంతో రోడ్లన్నీ వరదనీటితో నిండిపోయాయి. జగ్జీవన్ రాం చౌక్‌లో డ్రైనేజీ నీరు ఉప్పొంగి ప్రవహించి సమీపంలో ఉన్న దుకాణంలో వరద నీరు ప్రవేశించింది. గాంధీ చౌక్‌లో డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉండడంతో వరదనీరు భారీగా వచ్చి మురికి కాలువల్లో గుండా రోడ్లపైకి వరద నీరు వచ్చి దుకాణాల్లోకి చేరింది. దీంతో మురుగు నీటితో దుకాణాల యజమానులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. వారసంత కావడంతో కూరగాయల మార్కెట్‌లో బురదమయంగా మారడంతో కొనుగోలుదారులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. లైబ్రరీ సమీపంలో మురికి కాలువను మూసివేయడంతో వరదనీరు ఉర్దు మీడియం పాఠశాల సమీపంలో భారీగా


ఆసిఫాబాద్ పైకాజీనగర్‌కాలనీలో వరద నీరు

వచ్చి చేరి టేలాలోకి ప్రవేశించింది. పైకాజీ నగర్, చెక్‌పోస్టు, కంఠకాలనీ, తారకరామా నగర్ కాలనీల్లో రోడ్లన్నీ వరద నీటితో నిండిపోయి చెరువులను తలపించాయి.

కాగజ్‌నగర్‌లో ...

కాగజ్‌నగర్ : కాగజ్‌నగర్ పట్టణంలో శనివారం సాయంత్రం భారీ వర్షం కురిసింది. దీంతో లోతట్టు ప్రాంతాల్లో పూర్తి స్థాయిలో నీరు చేరింది. పలు వార్డుల్లోని మురికి కాల్వల్లో వర్షం నీరు నిండి పోయి ప్రవాహించాయి. మార్కెట్ ఏరియా, సంజీవయ్య కాలనీతో పాటు తదితర కాలనీల్లో వర్షం నీరు అధికంగా చేరింది.

ఆటోడ్రైవర్లు అక్రమ రవాణాకు దూరంగా ఉండాలి

ఎస్సై సుధాకర్

కాగజ్‌నగర్ రూరల్ : ఆటో డ్రైవర్లు మద్యం, టేకు కలపతో పాటు నిషేధిత వస్తువులను అక్రమంగా రవాణాచేయకుండా దూరంగా ఉండాలని ఈసుగాం ఎస్సై సుధాకర్ అన్నారు. శనివారం ఈసుగాం పోలీసు స్టేషన్‌లో ఆటో డ్రైవర్లకు ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మూడు నెలల వ్యవధిలో ఆటోల్లో అక్రమ మద్యం రవాణాతో పాటు ప్రమాదాలకు గురవుతున్నాయన్నారు. ఆటో డ్రైవర్లంటే చులకన భావంపోయి అక్రమ రవాణాను నిరోధించి ఆదర్శంగా ఉండేలా ప్రతి ఒక్కరూ కృషిచేయాలని సూచించారు. పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకోకుండా అతివేగాన్ని నిరోధించి ప్రమాదాల నివారణకు కృషిచేయాలన్నారు. గతంలో పోలీసు శాఖ ద్వారా జారీచేసిన ధృవీకరణ పత్రాలను, ఐడెంటి కార్డులను అందుబాటులో ఉంచుకోవడం లేదన్నారు. పలుమార్లు తనిఖీలు చేసినప్పటికీ పత్రాలు చూపించడం లేదన్నారు. పూర్తిస్థాయి ఫిట్‌నెస్‌తో పాటు నిబంధనల ప్రకారం ధృవీకరణ పత్రాలు అందుబాటులో ఉంచుకుని ప్రమాదాల నివారణకు కృషిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఈసుగాం ఏఎస్సై బాపు, మహిళా కానిస్టేబుల్ శ్రీలత, పోలీసులు, ఆటోడ్రైవర్లు పాల్గొన్నారు.

ముమ్మరంగా వాహనాల తనిఖీ

కాగజ్‌నగర్ రూరల్ : కాగజ్‌నగర్ మండలం చింతగూడ ఎక్స్‌రోడ్, ఈసుగాం శివమల్లన్న ఆలయ ప్రధాన రహదారిపై రూరల్ ఎస్సై రాజేష్, ఈసుగాం ఎస్సై సుధాకర్‌లు ముమ్మరంగా వాహనాలను తనిఖీచేశారు. ఈ సందర్భంగా వ్యక్తిగత లైసెన్సులు, వాహనపత్రాలు లేని పలువురి ద్విచక్ర వాహనాలదారులకు, ఆటో డ్రైవర్లకు జరిమానా విధించారు. పలువురిని బ్రీత్ ఎనలైజర్‌తో పరీక్షించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నో మార్లు ధృవీకరణ పత్రాలతో పాటు హెల్మెట్‌లు ధరించాలని తెలిపినప్పటికీ ద్విచక్ర వాహనదారులు నిబంధనలు భేఖాతరు చేస్తున్నారన్నారు. రెండు అంతకంటే ఎక్కువమార్లు ఎవరైనా వాహనాల తనిఖీల్లో పట్టుబడితే సీజ్ చేసి కేసులు నమోదు చేస్తామన్నారు.

సమస్యల పరిష్కారానికి రాజీలేని పోరాటం

జాక్టో సంఘం

ఆసిఫాబాద్ రూరల్ : ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి రాజీలేని పోరాటం చేస్తామని జిల్లా ఉపాధ్యాయుల సంయుక్త కార్యాచరణ సమితి నాయకులు అన్నారు. శుక్రవారం స్థానిక ఎస్టీయూ భవనంలో ఎస్టీయూ, టీటీఎఫ్, పీఆర్టీయూ, టీటీఎఫ్, ఎస్ఎల్‌టీపీ, హెచ్ఎంఏ, ఏటీపీ, టీడబ్ల్యూటీయూ తదితర సంఘాల నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాల విద్య బలోపేతం దిశగా కృషిచేస్తామన్నారు. ఈ నెల 28న సీపీఎస్‌కు వ్యతిరేకంగా పాఠశాల స్థాయిలో నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలపాలన్నారు. జిల్లా కేంద్రంలో నిరసన ర్యాలీ నిర్వహించి కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించాలన్నారు. సెప్టెంబర్ 1న చేపట్టనున్న పెన్షన్ విద్రోహ దినానికి జాక్టో సంపూర్ణ మద్దతు తెలుపుతుందన్నారు. ఉపాధ్యాయులు సామూహిక సెలవు పెట్టి ధర్నాకు హాజరుకావాలన్నారు. ఈ కార్యక్రమంలో స్టీరింగ్ కమిటీ సభ్యులు తాటి రవీందర్, పుర్క మానిక్‌రావు, ఎంఏ జబ్బార్, సుభాష్, చైతన్యకుమార్, నైతం నారాయణ, సంతోష్‌కుమార్, కుర్సెంత మనోహర్ పుర్క ఉద్ధవ్, జగన్నాథ్‌రావు, సామల సంతోష్‌కుమార్, దుర్గం రాజు, ఉప్రె ప్రకాష్, తుకారాం తదితరులు పాల్గొన్నారు.


ఐక్యత చాటుతున్న జాక్టో సభ్యులు

జాక్టో స్టీరింగ్ కమిటీ

ఉపాధ్యాయ సంఘాల సంయుక్త కార్యాచరణ సమితి జిల్లా స్టీరింగ్ కమిటీని శుక్రవారం ఎన్నుకున్నారు. తాటి రవీందర్, పుర్క మానిక్‌రావు, ఎంఏ జబ్బార్, రాథోడ్ సుభాష్, నైతం నారాయణ, కనక వెంకటేష్, పుర్క ఉద్ధవ్, సీహెచ్ ప్రసాద్, చౌహాన్ సునీల్, చైతన్య కుమార్, జాదవ్ కిరణ్‌కుమార్, రాథోడ్ దినేష్, తలండి లక్ష్మణ్, కొట్నాక వెంకట్‌రావు, సురేందర్, సంతోష్‌కుమార్‌లు ఎన్నికయ్యారు.


బైపాస్‌రోడ్డు ఏర్పాటు చేయాలని రాస్తారోకో చేస్తున్న బాధితులు

బైపాస్ రోడ్డు ఏర్పాటు చేయాలని రాస్తారోకో

వాంకిడి : వాంకిడి మండల కేంద్రం నాగ్‌పూర్-హైదరాబాద్ అంత రాష్ట్ర రహదారిపై శనివారం బాధితులు రాస్తారోకోచేశారు. మండల కేంద్రం నుంచి నాలుగు వరుసల రోడ్డు నిర్మాణాన్ని నిలిపివేసి బైపాస్‌రోడ్డు ఏర్పాటుచేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా బాధితుల పరిరక్షణ కమిటీ అధ్యక్షుడు గాదే ప్రవీణ్ మాట్లాడుతూ కొన్నేళ్ల నుంచి రోడ్డుకు ఇరువైపుల నివాసాలు ఏర్పాటు చేసి జీవనం సాగిస్తున్న అనేక మంది నిరుపేదలు నాలుగు వరుసల రోడ్డు నిర్మాణంతో సర్వం కోల్పోయే ప్రమాదముందన్నారు. గతంలో మండల క్రేందంలో 66 ఫీట్ల వరకు రోడ్డు ఏర్పాటుచేయనున్నట్లు ప్రభుత్వం ప్రకటించడంతో 66 ఫీట్లను వదులుకుని నివాసాలు, వ్యాపార సముదాయాలు ఏర్పాటుచేశారన్నారు. తాజాగా జాతీయ రహదారి నిర్మాణానికి 75 ఫీట్లు రోడ్డు ఏర్పాటు చేయడం వల్ల లక్షల రూపాయలతో నివాసాలు ఏర్పాటుచేసుకున్న అనేక మంది ప్రజలు ఆర్థికంగా నష్టపోవాల్సి వస్తుందని పేర్కొన్నారు. మండల కేంద్రంలో రోడ్డు పక్కన చిరు వ్యాపారాలు చేస్తూ వాటిపైనే జీవనం కొనసాగిస్తున్నారని నాలుగు వరుసల రోడ్డు నిర్మించడంతో వీధిన పడే ప్రమాదముందన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిరుపేద ప్రజల ఆర్థిక పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని వాంకిడి మండలంలో బైపాస్ రోడ్డు ఏర్పాటు చేసేలా చూడాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు ప్రహ్లాద్ ముండే, ఆజామ్, అంజద్‌పాషా, రవి, శేఖర్‌గౌడ్, లక్ష్మీనారాయణ, బాదితులు పాల్గొన్నారు.

రేపు హెచ్‌ఎం, వార్డెన్‌ల సమావేశం

ఆసిఫాబాద్ రూరల్ : జిల్లాలోని ఆశ్రమ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, వార్డెన్‌ల సమావేశం ఈ నెల 28న స్థానిక బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్నట్లు జిల్లా గిరిజనాభివృద్ధి అధికారి కృష్ణనాయక్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి వచ్చే ముందు ఎజెండా ప్రకారం తగిన నివేదికలతో సకాలంలో హాజరుకావాలని కోరారు.

'నాటిన ప్రతి మొక్కను సంరక్షించాలి'

కాగజ్‌నగర్ రూరల్ : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన హరితహారం కార్యక్రమంలో నాటిన ప్రతి మొక్కను సంరక్షించి పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలని కాగజ్‌నగర్ తహసీల్దార్ రామ్మోహన్‌రావు అన్నారు. శనివారం మండలంలోని పర్దార్‌గూడ సమీపంలోని శ్మశాన వాటికలో మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలలు, ఖాళీ స్థలాలతో పాటు ప్రభుత్వ కార్యాలయాలతో పాటు వివిధ గ్రామాల్లో శ్మశాన వాటికల్లో మొక్కలు నాటాలని ఆయన పిలుపునిచ్చారు. మండలంలోని విలేజ్ నెం.11లో ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయులు, విద్యార్థులు హరితహారం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కోసిని సర్పంచ్ నగునూరి శ్రీనివాస్, ఆర్ఐ రాంలాల్, ప్రధానోపాధ్యాయుడు రతన్ గైన్ తదితరులు పాల్గొన్నారు.


మొక్కలు నాటుతున్న తహసీల్దార్ రామ్మోహన్



వెండితెరపై 'శరణ్య' వెలుగులు

» ఫిదా సినిమాలో నిర్మల్ జిల్లా ఓలా అమ్మాయి



సినిమా సభ్యులతో శరణ్య

కుంటాల: నిర్మల్ జిల్లా కుంటాల మండలం ఓలా గ్రామానికి చెందిన శరణ్య వెండితెరపై నటించి అభిమానులను ఫిదా చేస్తోంది. వెండితెరపై తొలి ప్రయత్నంలోనే అద్భుతంగా నటించి పలువురి ప్రశంసలందుకుంటోంది. దిల్ రాజు నిర్మాతగా శేఖర్ కమ్ముల దర్శకత్వంలో ఇటీవల విడుదలైన 'ఫిదా' సినిమాలో హీరోయిన్ సాయి పల్లవికి అక్కగా, హీరో వరుణ్‌తేజ్‌కు వదినగా నటించింది. బిల్లోల నవీన్‌గౌడ్-శైలజ దంపతుల పెద్ద కుమార్తె శరణ్య. వీరు పిల్లల చదువుకోసం నిజామాబాద్ జిల్లా కేంద్రంలో స్థిరపడి అక్కడే ఉంటున్నారు. శరణ్య నిజామాబాద్‌లో చదువుతుండగా స్థానిక ఛానల్‌లో న్యూస్ రీడర్‌గా అవకాశం దొరికింది. అదే ఆమె జీవితాన్ని మలుపుతిప్పింది. అందం, దానికి తోడు తెలంగాణ యాసలో చక్కగా మాట్లాడే నేర్పరితనం ఉండడంతో హైదరాబాద్‌లోని ఓ ప్రముఖ ఛానల్‌లో న్యూస్ రీడర్‌గా పనిచేసే అవకాశం లభించింది. అక్కడ తనదైన శైలిలో వార్తలు చదువుతూ మంచి గుర్తింపు తెచ్చుకుంది. ఈ తరుణంలో తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలు తెలిసి ఉండి యాస, భాషలో ఆకట్టుకునే అమ్మాయి కోసం ఎదురుచూస్తున్న ప్రముఖ దర్శకుడు శేఖర్ కమ్ములకు శరణ్య గురించి తెలిసింది. ఫిదా సినిమాలో నటించే అవకాశం ఇస్తామని చెప్పడంతో శరణ్య కుటుంబీకులు ఓకే అన్నారు. దీంతో ఆమెకు వెండితెరపై నటించే అవకాశం లభించింది. అందివచ్చిన అవకాశాన్ని శరణ్య చక్కగా ఉపయోగించుకున్నారు.



ఫిదా సినిమాలో ఓ సన్నివేశంలో శరణ్య



దండేపల్లిలోని అద్దె భవనంలో తపాలాశాఖ కార్యాలయం



అద్దె భవనంలో కొనసాగుతున్న బీసీ బాలుర వసతి గృహం

పక్కా భవనాలకు మోక్షమెప్పుడో..?

» ప్రభుత్వ కార్యాలయాలకు సొంత గూడు కరువు
» దండేపల్లిలో అద్దె భవనాల్లో అరకొర వసతులతో తిప్పలు

దండేపల్లి: ఏళ్లు గడుస్తున్నా దండేపల్లి మండలంలో ప్రభుత్వ కార్యాలయాలకు స్వంత భవనాలు కరువవుతున్నాయి. దశాబ్దాల నుంచి వివిధ శాఖల ప్రభుత్వ కార్యాలయాలు అద్దె భవనాల్లో కొనసాగుతున్నాయి. దీంతో అరకొర వసతుల మధ్య సిబ్బంది, కార్యాలయాలకు వచ్చే లబ్ధిదారులు ఇబ్బందులు పడుతున్నారు. వివిధ పథకాలపై సర్కారు కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తున్నా ప్రభుత్వ కార్యాలయాలకు మాత్రం స్వంత భవనాలు నిర్మించడంలో నిర్లక్ష్యం వహిస్తోంది. అద్దె భవనంలో ఇరుకు గదులతో సిబ్బంది కాలం వెల్లదీస్తున్నారు. దండేపల్లిలో తపాలాశాఖ కార్యాలయం, బీఎస్ఎన్ఎల్, టెలిఫోన్ ఎక్చేంజీ కార్యాలయం, తెలంగాణ గ్రామీణ బ్యాంక్, బీసీ బాలుర వసతి గృహం, సహకార సంఘం కార్యాలయాలకు స్వంత భవనాలులేక అద్దె గృహాల్లోనే కొనసాగుతున్నాయి. ఇప్పటికైనా జిల్లా యంత్రాంగం, ప్రజాప్రతినిధులు స్పందించి అన్ని ప్రభుత్వ కార్యాలయాలకు స్వంత భవనాలు నిర్మించి సిబ్బంది, ప్రజల ఇబ్బందిని తొలగించాలని పలువురు కోరుతున్నారు.



అద్దె భవనంలో బీఎస్ఎన్ఎల్ కార్యాలయం



ఇంటిలో కుండీలతో ఏర్పాటు చేసిన పూల మొక్కలు

ఈ దంపతులు.. పర్యావరణ ప్రేమికులు..

» ఆ ఇళ్లే ఓ బృందావనం
» ఇంటి చుట్టూ పూల మొక్కలు
» కూరగాయల సాగు, పండ్ల తోటల పెంపకం



తులసి వనం వద్ద రమేష్ దంపతులు

మందమర్రి: ఇంటి ఆవరణలోని ఎకరంనర స్థలంలో వివిధ రకాల పూలు, పండ్ల మొక్కలు, కూరగాయలు సాగు చేస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు మందమర్రి పట్టణానికి చెందిన తౌటం రమేష్-శాంత దంపతులు. తమ ఇంటి చుట్టూ ఉన్న స్థలంలో మల్లె, కనకంబరం పూల తోటలను, దానిమ్మ తోట, తులసి వనాన్ని ఏర్పాటు చేసుకున్నారు. ఉదయం లేచిన వెంటనే మొక్కల పెంపకానికి సంబంధించి రక్షణ చర్యలను చేపడుతుంటారు. వీరిద్దరు ఎల్ఐజీ ఏజెంట్‌గా, ఆర్ఎంపీ వైద్యులుగా పని చేస్తూనే దొరికిన కొద్ది సమయంలో మొక్కల పెంపకానికి ప్రాధాన్యం ఇస్తున్నారు. పని నిమిత్తం ఎవరైనా ఈ దంపతుల ఇంటికి వెళితే తప్పకుండా వారు పెంపకం చేపడుతున్న పూల మొక్కలు, పండ్ల తోటలు, కూరగాయల సాగును చూస్తూ ఉండిపోవాల్సిందే. కూరగాయల చెట్లకు, పండ్ల తోటలకు వివిధ పోషక ఎరువులు వేయడం కోసం ప్రత్యేకంగా ఓ వాకింగ్ ట్రాక్‌ను కూడా ఏర్పాటు చేసుకున్నారు. పండించిన కూరగాయలను వారు వినియోగించుకోవడంతో పాటు చుట్టుపక్కల వారికి కూడా ఉచితంగా అందజేస్తుంటారు. ఈ పూల మొక్కలకు, తులసి మొక్కలకు ఆవు పేడ, మూత్రాన్ని ఎరువుగా వినియోగిస్తున్నారు. పూల మొక్కల మధ్యలో ఏర్పాటు చేసిన దేవుళ్ల విగ్రహాలు కూడా చూపరులను ఆకట్టుకుంటున్నాయి. వీరితో పాటు వీరి పిల్లలు కూడా తల్లిదండ్రుల బాటలోనే నడుస్తున్నారు. అంతేకాకుండా వాతావరణ కాలుష్యాన్ని నివారించడానికి పచ్చదనం ముఖ్యమనే నినాదాన్ని కూడా ఈ దంపతులు చుట్టుపక్కల వారికి వివరిస్తుంటారు.



ఇంటి ముందు ఏర్పాటు చేసిన అందమైన పూల మొక్కలు



ఇంటి ఆవరణలో మల్లె తోటలు



సాగు చేసిన కూరగాయల తోటలు



అట్టముక్కలతో తయారు చేసిన డిజైన్



పడేసే జీన్‌తో తయారు చేసిన బ్యాగు



పేపర్ ముక్కలతో..



వ్యర్థాలతో ఆకర్షణీయమైన వస్తువులు

» రద్దీ పేపర్‌తో డిజైన్లు
» అట్టముక్కలతో చక్రాల బండి
» అబ్బుర పరుస్తున్న చిన్నారి ఆలోచన

ఇంట్లో, ఆఫీసులో వ్యర్థ వస్తువులను తరుచూ బయట పడేస్తుంటాం. కాగా వీటిని కూడా మళ్లీ వినియోగంలోకి తీసుకు వచ్చేలా ఓ చిన్నారి ఆలోచిం చింది. వ్యర్థాలతో పలు రకాల వస్తువులు తయారు చేస్తూ అబ్బుర పరుస్తోంది. కురమంభీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్‌నగర్ పట్టణంలోని నవోదయ విద్యాలయంలో 8వ తరగతి చదువుతున్న శ్రీ నిత్య వ్యర్థాలతో వస్తువులు తయారు చేస్తూ అబ్బుర పరుస్తోంది. ఒక వైపు చదువుకుంటూనే మరో వైపు వ్యర్థ వస్తువులతో వినియోగంలోకీ తీసుకు వస్తూ ఆకర్షణీయమైన వస్తువులను తయారు చేస్తూ భేష్ అనిపించుకుంటుంది. చిన్న పాటి ముక్కలు, బాటిళ్లు, రద్దీ పేపర్లు, కాటన్ డబ్బాలు, అక్కరకు రాని వైర్లు, తీగెలతో చక్కటి వస్తువులను తయారు చేస్తూ పలువురు మన్ననలు అందుకుంటోంది.

◆ కాగజ్‌నగర్

వ్యర్థాలను వినియోగంలోకి తీసుకొచ్చేందుకే...

- శ్రీ నిత్య, 8వ తరగతి, నవోదయ విద్యాలయం




వివిధ వస్తువులను స్థానికులు పడేయడం చూసి వాటిని వినియోగంలోకి తీసుకురావడంపై ఆలోచించాను. ఈ మేరకు చిన్న పాటి కార్డ్‌బోర్డు ముక్కలతో ప్రయోగం చేశాను. అలాగే వివిధ బాటిళ్లను కట్ చేసి మొక్కలు పెంచుకునేందుకు అనువుగా ఉండే డిజైన్లను తయారు చేశారు. అట్టమక్కులతో చక్రాల బండి తయారీకి ఆలోచించి సాధించాను. రద్దీ పేపర్‌తో షోకేజ్ డిజైన్ చేశాను. ఇవి ఆకర్షణీయంగా ఉండడం చూసి పలువురు అభినందించారు. మాది లక్సెట్టిపేట. చదువు నిమిత్తం ఇక్కడికి వచ్చాను.

ఐఐసీటీ శాస్త్రవేత్తలకు 'నైనా సక్సేనా'

జాతీయం

కొత్త నోట్ల విడుదల



గాంధీ సిరీస్‌కు చెందిన కొత్త 50 రూపాయల నీలం రంగు నోట్లను ఆర్‌బిఐ ఆగస్టు 18న విడుదల చేసింది. దీనిపై చారిత్రక నగరం హంపి రాతి రథం చిత్రాన్ని ముద్రించారు. రూ.200 నోటును కూడా ఆగస్టు 25న విడుదల చేసింది. 50 కోట్ల రూ.200 నోట్లను ముద్రించినట్లు ఆర్‌బిఐ ప్రకటించింది.

ట్రిపుల్ తలాక్ చెల్లదు

ట్రిపుల్ తలాక్ చెల్లదని సుప్రీంకోర్టు తీర్పు చెప్పింది. ఈ విధానం రాజ్యాంగానికి, ఖురాన్ మూల సూత్రాలకు విరుద్ధంగా ఉందని వ్యాఖ్యానించింది. ఆగస్టు 22న సుప్రీంకోర్టు తీర్పు వెలువరించింది. తలాక్‌పై సుప్రీంను ఆశ్రయించిన ఐదుగురు మహిళలు సాయరా బానో, ఇష్రత్ జహాన్, గుల్షన్ పర్వీన్, అఫ్రీన్ రెహ్మాన్, అతియా సబ్రీ. ముంబైకి చెందిన భారతీయ ముస్లిం మహిళా ఆందోళన్ సంస్థ ఆరో పిటిషనర్‌గా న్యాయ పోరాటంలో భాగస్వామి అయ్యారు. ఐదుగురు న్యాయమూర్తుల ధర్మాసనం లోని న్యాయమూర్తులు సీజే జస్టిస్ ఖేహార్, జస్టిస్ నారిమన్, జస్టిస్ జోసెఫ్, జస్టిస్ లలిత్, జస్టిస్ నజీర్. ముమ్మారు తలాక్ అనేది మతపరమైన ఆచారమని, దాన్ని ఆరు నెలల పాటు నిలుపుదల చేసి, ప్రభుత్వం ఒక చట్టం చేయడం మేలని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఖేహార్, జస్టిస్ ఎస్.అబ్దుల్ నజీర్‌లు తమ తీర్పులో అభిప్రాయపడ్డారు. మిగతావారు దీనితో ఏకీభవించలేదు. ముమ్మారు తలాక్ రాజ్యాంగ అతిక్రమణేనని వారు పేర్కొన్నారు. ఈ మేరకు 3-2 ఆధిక్యంతో సీజేఐ తీర్పు వెలువరించారు.

అంతర్జాతీయం

'బ్రిటన్ చైల్డ్ జీనియస్' రాహుల్

ప్రఖ్యాత భౌతిక శాస్త్రవేత్తలు ఐన్‌స్టీన్, స్టీఫెన్ హాకింగ్‌లకు మించిన మేధస్సు కలిగినవాడిగా మన్ననలు పొందిన బ్రిటన్‌లోని భారత సంతతి బాలుడు(12) రాహుల్ దోషి బాల మేధావి కిరీటాన్ని దక్కించుకొన్నాడు. చానల్ 4 చైల్డ్ జీనియస్ పేరుతో నిర్వహించిన పోటీలో రాహుల్ విజేతగా నిలిచాడు. 9 ఏళ్ల రోనన్‌తో పోటీ పడి 10-4తో విజయం సాధించాడు.

చైనాలో వేగవంతమైన బుల్లెట్ రైలు



ప్రపంచంలోనే అత్యంత వేగవంతమైన బుల్లెట్ రైలును చైనా 2017 సెప్టెంబరు 21 నుంచి నడపనుంది. బీజింగ్ నుంచి వాణిజ్య రాజధాని షాంఘైకి 1250 కి.మీ. దూరాన్ని ఈ రైలు కేవలం నాలుగున్నర గంటల్లోనే చేరుకోగలదు. 'ఫక్సింగ్' పేరుతో ప్రవేశపెట్టనున్న ఈ బుల్లెట్ రైళ్లు గంటకు 350 కి.మీ. వేగంతో ప్రయాణించగలవు.

కరెంట్ అఫైర్స్



రామచంద్రారెడ్డి ఉప్పుల

రాష్ట్రీయం

ఎలిమినేడులో వైమానిక పార్కు

తెలంగాణలో మూడో వైమానిక పార్కును రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండలం ఎలిమినేడులో ఏర్పాటు చేయనున్నారు. ప్రస్తుతం ఆదిభట్ల, శంషాబాద్‌లలో ఉన్నాయి. కొత్తగా వైమానిక, రక్షణ పరికరాలు తయారీ పరిశ్రమల ఏర్పాటుకు మరికొన్ని సంస్థలు ముందుకొచ్చాయి. ఈ నేపథ్యంలో ఎలిమినేడులో మూడో పార్కు ఏర్పాటు చేయనుంది.

దేశంలోనే అతి పెద్ద ఎఫ్‌డిఐ

ఎస్సార్ ఆయిల్‌ను మాస్కోకు చెందిన చమురు దిగ్గజం రాస్‌నెఫ్ట్‌కు విక్రయించే ప్రక్రియ పూర్తి అయింది. ఎస్సార్‌కు ఈ విక్రయం వల్ల రూ.83850 కోట్లు లభించాయి. భారత్‌లోకి అతి పెద్ద విదేశీ ప్రత్యక్ష పెట్టుబడి ఇదే. రష్యా నుంచి ఏ దేశానికైనా వెళ్లిన భారీ పెట్టుబడి కూడా ఇదే.

పురస్కారం

జాతీయ క్రీడా అవార్డులు

కేంద్ర ప్రభుత్వం 2017 ఆగస్టు 22న జాతీయ క్రీడా అవార్డులను ప్రకటించింది. ఇద్దరికి ఖేల్ రత్న, 17 మందికి అర్జున, ముగ్గురిని ధ్యాన్‌చంద్, ఏడుగురిని ద్రోణాచార్య అవార్డులకు ఎంపిక చేసింది. ఆగస్టు 29న రాష్ట్రపతిభవన్‌లో జరిగే ప్రత్యేక కార్యక్రమంలో రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ ఈ అవార్డులను క్రీడాకారులకు అందజేస్తారు.

రాజీవ్ ఖేల్‌రత్న..



దేశంలో అత్యున్నత క్రీడా పురస్కారం. ఈ అవార్డు కింద రూ.7.5 లక్షల నగదు ఇస్తారు. దేవేంద్ర ఝఝూరియా (పారా అథ్లెట్ - జావెలిన్ త్రో), సర్దార్‌సింగ్ - హాకీ

ద్రోణాచార్య...

కోచ్‌లకు ఇచ్చే అత్యున్నత పురస్కారం. ఈ అవార్డు కింద రూ. 5 లక్షల నగదు బహుమతి ఇస్తారు. ఆర్.గాంధీ (మరణానంతరం) - అథ్లెటిక్స్, హీరానంద్ కటారియా - కబడ్డీ, జిఎస్ఎస్‌వి ప్రసాద్ - బ్యాడ్మింటన్, బ్రిజ్‌భూషణ్ మొహంతి - బాక్సింగ్, పి.ఎ.రాఫెల్ - హాకీ, సంజయ్ చక్రోబర్తి - షూటింగ్, రోషన్ లాల్ - రెజ్లింగ్

అర్జున..

17 మందిని అర్జున అవార్డుకి ఎంపిక చేశారు. అవార్డు కింద రూ.5లక్షల నగదు అందిస్తారు. సురేఖ - ఆర్చరీ, కౌష్‌బీర్ కౌర్ - అథ్లెటిక్స్, అరోకియా రాజీవ్ - అథ్లెటిక్స్, ప్రశాంతి సింగ్ - బాస్కెట్‌బాల్, లైష్‌రాం దేబేంద్రోసింగ్ - బాక్సింగ్, చటేశ్వర్ పూజారా - క్రికెట్, హర్మన్‌ప్రీత్ కౌర్ - క్రికెట్, ఓయినమ్ బెంబెందేవి - ఫుట్‌బాల్, ఎస్ఎస్‌పి చౌరాసియా - గోల్ఫ్, ఎస్‌వి సునీల్ - హాకీ, జస్వీర్‌సింగ్ - కబడ్డీ, ప్రకాశ్ - షూటింగ్, అమల్‌రాజ్ - టేబుల్ టెన్నిస్, సాకేత్ మైనేని - టెన్నిస్, సత్య వ్రత్ కడియన్ - రెజ్లింగ్, మరియప్పన్ తంగవేలు - పారా అథ్లెట్, వరుణ్ సింగ్ భాటి - పారా అథ్లెట్

ధ్యాన్‌చంద్..

క్రీడా రంగానికి విశేష సేవలు అందించినవారికి ఈ జీవిత సాఫల్య పురస్కారాన్ని బహూకరిస్తారు. ఈ అవార్డు కింద రూ.5 లక్షల నగదు అందజేస్తారు. భూపేంద్రసింగ్ - అథ్లెటిక్స్, సయ్యద్ షహీద్ హకీం - ఫుట్‌బాల్, సుమరాయ్ టెటె - హాకీ

కెసిఆర్‌కి 'గ్లోబల్ అగ్రికల్చర్ లీడర్‌షిప్'



తెలంగాణ ముఖ్యమంత్రి కె.చంద్రశేఖరరావు ప్రతిష్ఠాత్మక గ్లోబల్ అగ్రికల్చర్ లీడర్‌షిప్- 2017 అవార్డుకు ఎంపిక య్యారు. తెలంగాణలో రైతులు, వ్యవసాయరంగం అభివృద్ధికి సీఎం తీసుకొంటున్న చర్యలు, రైతుల సంక్షేమానికి చేసిన విశేష సేవలకు ఈ అవార్డు దక్కింది. రైతులకు దాదాపు 17 వేల కోట్ల రుణాలు మాఫీ చేశారు. ఎరువుల కొనుగోలుకు ఎకరానికి ప్రతి పంట కాలానికి రూ.నాలుగు వేలు అందించడం వంటి నూతన పథకాలను ప్రవేశపెట్టారు. 2008లో 'ఇండియన్ కౌన్సెల్ ఆఫ్ ఫుడ్ అండ్ అగ్రికల్చర్' ఈ అవార్డును ఏర్పాటు చేసింది. 2009లో స్వామినాథన్, 2011లో శరద్‌పవార్, 2013లో రమణ్‌సింగ్, 2014లో ప్రకాశ్‌సింగ్ బాదల్, 2015లో అఖిలేష్ యాదవ్, 2016లో శివరాజ్‌సింగ్ చౌహాన్, రతన్ టాటాలకు ఈ అవార్డును అందించారు.

ఐఐసీటీ శాస్త్రవేత్తలకు 'నైనా సక్సేనా'

హైదరాబాద్‌కు చెందిన ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కెమికల్ టెక్నాలజీ సంస్థకు చెందిన శాస్త్ర వేత్తల బృందానికి ప్రతిష్ఠాత్మక నైనా సక్సేనా అవార్డు దక్కింది. సామాజిక సంక్షేమం, పారిశ్రామిక పురోగతి కోసం మెంబ్రేన్ టెక్నాలజీని వృద్ధి చేయడంలో చేసిన కృషికి ఖరగ్‌పూర్ ఐఐటీ 'నైనా సక్సేనా ఎక్సలెన్స్ ఇన్ టెక్నాలజీ అవార్డు- 2017'ను అందజేసింది. కెమికల్ ఇంజనీరింగ్ విభాగం ముఖ్య శాస్త్రవేత్త శ్రీధర్ ఆధ్వర్యంలోని బృంద సభ్యులు పావని వాద్యా, సిద్ధార్థ మాలిక్, వైవిఎల్. రవికుమార్, గోవర్ధన్, చంద్రశేఖర్ ఈ పురస్కారాన్ని అందుకొన్నారు. ఔషధ, ఉక్కు, వస్త్ర, పెట్రో కెమికల్ విభాగాల్లో అవసరమయ్యే ఎలక్ట్రోడయాలసిస్, నానోఫిల్ట్రేషన్ ప్లాంట్లను రూపొందించడంలో ఈ బృందం కీలకంగా వ్యవహరించింది. సామాజిక సంక్షేమంలో భాగంగా 14 అధునాతన ఆర్వో ప్లాంట్లను వీరు రూపొందించారు.

కపిలవాయి లింగమూర్తికి 'దేవులపల్లి'

దేవులపల్లి రామానుజరావు పురస్కారానికి ప్రముఖ కవి పండితుడు, పరిశోధకుడు కపిలవాయి లింగమూర్తి ఎంపికయ్యారు. రామానుజరావు శత జయంతిని పురస్కరించుకొని తెలంగాణ సారస్వత పరిషత్ ఈ అవార్డును అందిస్తోంది. పాలమూరు జిల్లాలో 1928లో జన్మించిన లింగమూర్తి కవితలు, గీతాలు, వచనాలు, శతకాలు, కావ్యాలు, నాటకాలు, స్థల చరిత్రలు, బాల సాహిత్యం వంటి అనేక ప్రక్రియల్లో శతాధిక గ్రంథాలు రచించారు.

స్వయం ఉపాధి

ఫైబర్ సిమెంట్ బోర్డులు



మైనంపాటి శ్రీనివాసరావు
బిజినెస్ కన్సల్టెంట్
సెల్: 9866119816

సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధితో వివిధ రంగాల్లో నూతన ఉత్పత్తుల ఆవిష్కారం సర్వ సాధారణమైంది. ఇదే కోవలో భవన నిర్మాణ రంగం కూడా విభిన్నమైన ఉత్పత్తులకు నాంది పలికింది. కృత్రిమ ఇసుక, కృత్రిమ కంకర, కృత్రిమ చెక్క బోర్డులు, యుపివిసి ద్వారబంధాలు, తలుపులు, ఎఎసి బ్లాకులు వంటి అనేక రకాలు తరాల నాటి సంప్రదాయ ఉత్పత్తులకు ప్రత్యామ్నాయాలుగా వాడుకలోకి వచ్చాయి. అలాగే ప్రస్తుతం నిర్మాణ రంగంలో పర్యావరణానికి అనుకూలంగా ఉండే ఫైబర్ సిమెంట్ బోర్డులు వచ్చి చేరాయి.

ఫైబర్ సిమెంట్ బోర్డులు: పోర్టులాండ్ సిమెంట్, ఫ్లైయాష్, రంపపు మిల్లు పొట్టు/ చెక్కపొడి, ఉడ్ పల్ప్, సిలికా / క్వార్జ్ పొడి, ఇసుక, కొన్ని రసాయనాలను నిర్ణీత నిష్పత్తిలో బాగా కలిపి 4, 6, 8, 10, 12, 14, 16 మిల్లీ మీటర్ల మందంతో బోర్డులు తయారు చేస్తారు. వీటిని నునుపుగా ఉండేలా వివిధ డిజైన్లలో సిమెంటు రంగు/ ఇతర రంగుల్లో కూడా తయారు చేస్తున్నారు. సాధారణంగా ఈ బోర్డులు 122 సెం.మీ. వెడల్పు, 244 సెం.మీ. పొడవుతో ఉంటాయి. అవసరాన్ని బట్టి పొడవు / వెడల్పులను మార్చుకోవచ్చు.



లక్షణాలు: ● నీటిని పీల్చుకొనే లక్షణం తక్కువగా ఉంటుంది. త్వరగా ఎండుతుంది. ● మంటలను తట్టుకొనే లక్షణాలు ఉంటాయి. ● పర్యావరణానికి హాని చేకూర్చే ఆస్‌బెస్టాస్‌కు ప్రత్యామ్నాయంగా వినియోగించవచ్చు. ● దృఢంగా ఉండి దీర్ఘకాలం మన్నికతో ఉంటాయి. ● మేకులు కొట్టడానికి, సిమెంట్‌తో అతికించడానికి అనుకూలంగా ఉంటాయి. ● వాతావరణ పరిస్థితులను తట్టుకొని నిలబడతాయి. ● శబ్దాన్ని, వేడిని ప్రసరించవు. అంటే ఇన్సులేటర్‌గా పనిచేస్తాయి. దీని వల్ల భవన విద్యుత్ ఆదా అవుతుంది. ● వీటి అమరిక వల్ల భవనం లోపలి, బయటి భాగాలు అందంగా, రిచ్‌గా కనిపిస్తాయి.

వినియోగం: ● ఫైబర్ సిమెంట్ బోర్డులను భవనం లోపలి భాగాల్లో ప్లైఉడ్‌కు ప్రత్యామ్నాయంగా వినియోగించవచ్చు. అరల విభజనకు వాడవచ్చు. ● కిచెన్, బాత్ రూమ్స్‌లో టేబుల్ టాప్‌గా వాడవచ్చు. ● గోడల ప్లాస్టరింగ్‌కు బదులు వీటిని అమర్చడం ద్వారా భవన లోపలి భాగాలను అందంగా మార్చవచ్చు ● నేలమీద టైల్స్ వేయడానికి ముందు ఈ బోర్డులను పరచి వాటిపై ఉడెన్ టైల్స్, సిరామిక్ టైల్స్ అతికించవచ్చు. ● వాణిజ్య ప్రదేశాల్లో తక్కువ మందం పార్టిషన్స్ కోసం ఇనుప లేదా చెక్క చట్రాల్లో ఈ బోర్డులను బిగించి తక్కువ ఖర్చుతో కేబిన్స్ ఏర్పరచవచ్చు. ● రూఫ్ సీలింగ్ కోసం వీటిని వాడవచ్చు ● భవనం లోపలి గోడలకు సగం వరకు లేదా మొత్తంగా వీటిని అంటించవచ్చు. ● ప్రి ఫ్యాబ్రికేటెడ్ గృహాల నిర్మాణంలో విస్తృతంగా వాడవచ్చు. ● భవనం బయటి గోడలకు వీటిని అతికించడం ద్వారా గోడలను వాతావరణ ప్రభావ మార్పుల నుంచి రక్షించడమే కాకుండా ఆకర్షణీయంగా కనిపించేలా ఉంచవచ్చు. ● అన్ని రకాల భవన నిర్మాణాల్లో అంటే నివాస గృహాలు, కార్యాలయాలు, వాణిజ్య భవనాలు, షాపింగ్ కాంప్లెక్స్‌లు, హోటళ్లు, వంటి అన్ని రకాల భవన నిర్మాణాలకు ఈ బోర్డులను వినియోగించవచ్చు.

యంత్ర పరికరాలు: ఆటోమేటిక్ ఫైబర్ సిమెంట్ బోర్డ్ ప్రొడక్షన్ ప్లాంట్, బోర్డ్ కటింగ్ పరికరాలు, లిఫ్టింగ్ యంత్రాలు, ఇతర పరికరాలు

ముడి పదార్థాలు

● పోర్టులాండ్ సిమెంట్ ● ఫ్లైయాష్ ● రంపపు పొట్టు ● ఇసక ● సిలికా పొడి ● రసాయనాలు

తయారీ: నిర్ణీత నిష్పత్తిలో ముడి పదార్థాలను నీటితో కలిపి జావగా తయారుచేసి మౌల్డ్‌లో వేసి బోర్డులను తయారు చేస్తారు. తరవాత వీటిని ఆటో క్లేవ్‌లో ఉంచి స్టీమ్ ద్వారా తేమ తొలగిస్తారు. గోదాములో భద్రపరచి మార్కెట్‌కు తరలిస్తారు.

మార్కెటింగ్: ఈ బోర్డులను ప్రధానంగా భవన నిర్మాణంలో మాత్రమే కాకుండా గృహ, పారిశ్రామిక, వాణిజ్య, ప్రభుత్వ, ప్రైవేటు రంగాల్లోని నిర్మాణదారులకు వీటిని మార్కెట్ చేయాల్సి ఉంటుంది. ఫ్యాక్టరీలు, గోదాములు, స్టోర్ కాంప్లెక్స్‌లు, హెల్త్ క్లబ్స్, సూపర్ మార్కెట్లు, మల్టీప్లెక్సులు, గృహ సముదాయాలకు వీటిని విస్తృతంగా వినియోగించవచ్చు. కాబట్టి భవన నిర్మాణదారులు, కాంట్రాక్టర్లును టార్గెట్ చేసి డైరెక్ట్ మార్కెటింగ్ పద్ధతిలో అమ్మకాలు జరుపుకోవాల్సి ఉంటుంది.

పరిశ్రమ వివరాలు:

ఉత్పత్తి సామర్థ్యం: రోజుకు 2,000 బోర్డులు(122 244 సెం.మీ)


పరిశ్రమ వ్యయం: రూ.650 లక్షలు(రూ.6.50 కోట్లు)

What is the total number of...

QUANTITATIVE APTITUDE

Direction (1-5): Study the following bar graph and table carefully and answer the given question.

Bar graph shows the number of employees working in YES & YES Publication in different departments and table shows the ratio between male and female employees



Departments	Male	Female
Content	7	18
Typing	2	3
Account	7	8
Production	2	3
Selling	19	6
HR	4	8

1. What is the total number of males working in all the departments together?
(1) 755 (2) 925 (3) 988 (4) 784 (5) None of these
2. What is the number of females working in the HR department?
(1) 458 (2) 428 (3) 436 (4) 400 (5) None of these
3. What is ratio between the total number of males working in the Production department and Selling department?
(1) 8 : 19 (2) 18 : 7 (3) 14 : 15 (4) 17 : 8
(5) None of these
4. In which department is the lowest number of Females working?
(1) Content (2) Production (3) HR
(4) Account (5) None of these
5. What is the total number of employees from all the departments together in YES & YES Publication?
(1) 1500 (2) 1575 (3) 1525 (4) 1625
(5) None of these
6. A man borrows ₹ 3000 at rate of 10% compounded annually. At the end of each year, he pays back ₹ 1000. How much amount should be pay at the end of the 3rd year to clear all his dues?
(1) ₹1583 (2) ₹1789 (3) ₹1600 (4) ₹1683
(5) None of these
7. How many 4 letter words with or without meaning can be formed out of the letters of the word, 'LOGARITHMS', if repetition of letters is not allowed?
(1) 40 (2) 400 (3) 5040 (4) 2520
(5) None of the above
8. In a lottery, there are 10 prizes and 25 blanks. A lottery is drawn at random. What is the probability of getting a prize?
(1) $\frac{1}{10}$ (2) $\frac{2}{5}$ (3) $\frac{2}{7}$ (4) $\frac{5}{7}$ (5) None of these
9. How many five-digit numbers can be formed using the digits 2, 3, 8, 7, 5 exactly once such that the number is divisible by 125?
(1) 0 (2) 1 (3) 4 (4) 3 (5) 5
10. Bipin invested ₹ 1,50,000 in a business. After 5 months, Lucky invested ₹ 6,25,000 in the same business while Bipin invested an additional ₹ 3,00,000. Due to its rising popularity, Jawed also invested ₹ 5,00,000 in the same. If the profit earned at the end of one year by Bipin is ₹ 37,400 and by Lucky is ₹ 42,000, then find the profit earned by Jawed.
(1) ₹ 25,200 (2) ₹ 28,800 (3) ₹ 31,200
(4) ₹ 32,200 (5) ₹ 34,280

Direction (11 - 15): In the following question two equations I and II are given. Solve the equations and answer the questions.

Give Answer if
(1) $x > y$ (2) $x \geq y$ (3) $x < y$ (4) $x \leq y$
(5) $x = y$ or Relation between x and y cannot be established.

11. I. $\sqrt{1225x} + \sqrt{4900} = 0$
II. $(81)^{1/4} y + (343)^{1/3} = 0$
12. I. $\frac{18}{x^2} + \frac{6}{x} - \frac{12}{x^2} = \frac{8}{x^2}$
II. $y^3 + 9.68 + 5.64 = 16.95$
13. I. $\frac{(2)^5 + (11)^3}{6} = x^3$
II. $4y^3 = -(589 \div 4) + 5y^3$
14. I. $12x^2 + 11x + 12 = 10x^2 + 22x$
II. $13y^2 - 18y + 3 = 9y^2 - 10y$
15. I. $(x^{7/5} \div 9) = 169 \div x^{3/5}$
II. $y^{1/4} \times y^{1/4} \times 7 = 273 \div y^{1/2}$



B. Krishna Kishore
Senior Faculty
Dimensions Coaching
Centre, Guntur.

RRB, PO's & Clerks Special

Answers With Explanation

(1-5) :

1. (3) Required total
$= \frac{100}{25} \times 7 + \frac{200}{5} \times 2 + \frac{300}{15} \times 7 + \frac{400}{5} \times 2 + \frac{500}{25} \times 19 + \frac{600}{12} \times 4$
$= 28 + 80 + 140 + 160 + 380 + 200$
$= 988$
2. (4) Required no. of female in HR department
$= 600 \times \frac{8}{12} = 400$
